ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి
[సచిత్ర వార పత్రిక]
మీకుటుంబానికి ఉత్తమ కాలక్షేపమార్గం
వారం వారం తప్పక చదవండి.
వెల: 60 పైసలు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం

★★★ Telephones : 74212, 74343

సంపుటి 16
సంచిక 121

విజయవాడ, నవంబరు 2, 1975 ఆదివారం

6 పేజీలు
25 పైసలు

68 సంవత్సరాలుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహలేహ్యం (రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు)
పాలాయిస్త్రీ, నపుంసకత్వ, రతిలకు, బలహీనపుష్పు మొ॥ అనేక వ్యాధి సముదాయము. అన్ని విధములైన బలహీనతలకు పోగొట్టి పుష్టి, పౌరుషము, మిక్కిలి బలము కలిగించుటలో అద్వితీయమైనది.
220 గ్రా॥ డబ్బా రు.6–75. పోస్టేజీ అదనము
పి.శి.వి.అండ్‌కో, పెరిదేపి, ప్రకాశం జిల్లా
పెద్ద వ్యాపారము, వైద్య సలహా ఉచితము. ఏజన్సీలు ఇవ్వబడును

"గ్రామసీమల అభివృద్ధికి పంచాయతీరాజ్ విధానమే శరణ్యం"

రజతోత్సవాలసందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విస్పష్ట ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— పన దేశంలోని గ్రామసీమలు సత్వరాభివృద్ధి సాధించడానికి పంచాయతీరాజ్య విధానం తప్ప మార్గాంతరం లేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ స్పష్టంగా ప్రకటించారు.

నేటి సాయంత్రం రవీంద్ర భారతిలో పంచాయతీ రాజ్ రజతోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఈ విస్పష్ట ప్రకటన చేశారు.

ఈ వ్యవస్థ పనిచేస్తున్న తీరులో కొన్ని లోపాలున్న మాట నిజమేనని. అయితే వీటిని తొలగించుకొనాలి కాని ఈ వ్యవస్థను రద్దు చేయాలనడం దానికి పరిష్కారం కాజాలదని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.

ఈ రజతోత్సవ సభకు పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ లక్ష్మణదాసు అధ్యక్షత వహించారు.

సుదీర్ఘకాలం పాటు పంచాయతీరాజ్ వ్యవస్థతో సన్నిహిత సంబంధం వున్న వ్యక్తిగా ఈ వ్యవస్థను రద్దుచేయడానికి తాను అంగీకరించజాలనని. దేశంలో ప్రజాస్వామ్య విధానానికి ఈ వ్యవస్థ చక్కటి ప్రాతినిధికను సృష్టిస్తున్నది. కావడమే దానికి కారణమని ఆయన అన్నారు. అంతేగాక దేశంలో నూతన నాయకత్వం అభివృద్ధి కావడానికి ఈ వ్యవస్థ చక్కటి శిక్షణాక్షేత్రంగా ఉన్నదని కూడా ఆయన అన్నారు.

దేశంలో, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో పనం సాధించిన అభివృద్ధికి పంచాయతీ రాజ్య కార్యక్రమాలు కృషి మాత్రమే ప్రధానంగా కారణమని కూడా ఆయన పునరుద్ఘాటించారు.

అసదికారుల పాత్ర

అభివృద్ధి కార్యక్రమాలు చక్కగా కొనసాగడం, పంచాయతీరాజ్ వ్యవస్థ విజయవంతంకావడం అన్నది ఈ వ్యవస్థకు నాయకత్వంవహిస్తున్న అసదికారులపై ఆధారపడి వున్నదని కూడా ఆయన వివరించారు.

"అనేక కారణాలవల్ల 1964 నుంచి ఈ వ్యవస్థలో సడత ఏర్పడినమాట నిజమే. అప్పటినుంచి ప్రభుత్వం కూడా ఈ వ్యవస్థ విషయంలో తగుశ్రద్ధను కనబరచలేదు. పైగా అవసరమైన మేరకు నిధులను లభ్యం చేయకపోవడం ద్వారా దీనిని ఉపేక్షించడం కూడా జరిగింది. దీనికితోడు ఈ సంస్థలలో రాజకీయాల ప్రాబల్యం కూడా హెచ్చింది. కొందరు కార్యకర్తలు తాము చేయదగిన పని ఏదీ లేదన్నట్టు టీకర్లను బదిలీచేయడంపైనే తమ దృష్టిని కేంద్రీకరించారు" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ సంస్థలలోని కార్య

(మిగతా 4 వ పేజీలో)

న్యూఢిల్లీలో జరిగిన కామన్‌వెల్త్ పార్లమెంటరీ మహాసభలో ప్రసంగిస్తున్న కామన్‌వెల్త్ సెక్రటేరియట్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. రామ్‌ఫాల్

లోకం తీరు

"తంజావూరు వెళ్ళి ఓ కిలో పులిపాయలు పట్టుకురా!"
"కిలోల లెక్కన అమ్మరు. పుల్లి పాయలు పండల లెక్కనే!"

రాజధానిలో అక్రమ ఆక్రమణల తొలగింపుకు వీలుగా చట్టం

ప్రభుత్వానికి గవర్నరు శ్రీ ఓబుల్ రెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1 — అంత రగరాలలోని వీధులలో, కాలిబాటలను మార్గాక్రమణలను, వ్యాపారం చేసుకునే వారికి, తమను విశ్వాసానికు చేపట్టిన వారిని 24 గంటలలో తొలగించడానికి ఒక చట్టం తీసుకురావలసిందిగా రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్. ఓబుల్ రెడ్డి నేడు ప్రభుత్వానికి సూచించారు.

ఆక్రమణ చేసిన వారికి నష్టపరిహారం లేకుండా చట్టం తీసుకువస్తే, వెంటనే సంతకం చేసేందుకు సిద్ధంగా వున్నానని, వారు కోర్టుకు పోకుండా, రాజ్యాంగంలోని రెండవ పరిచ్ఛేదం క్రింద చట్టం రూపొందించవచ్చునని గవర్నరు సూచించారు.

పట్టణాభివృద్ధి సంస్థ దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన "హైదరాబాద్ నాడు, నేడు, రేపు" ప్రదర్శనను గవర్నరు ప్రారంభోత్సవం చేశారు.

హైదరాబాద్ నగరంలో పందల సంఖ్యలో మురికివాడలు ఏర్పడినవాటికి, స్థలాల దురాక్రమణలు, పరిశ్రమల ఆవరణలకు మాజీ మున్సిపల్ కౌన్సిలరు, మున్సిపల్ అధికారులు మొదలుకొని, చిన్న ఉద్యోగుల వరకు బాధ్యత వహించవలసి వుంటుందని అన్నారు.

పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రతిపాదనతో కమిటీలు ఏర్పాటుచేసి వారి సలహాసహకారాలు తీసుకోవాలని శ్రీ రెడ్డి పట్టణాభివృద్ధి సంస్థను సూచించారు.

సభకు పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పుల్లా సుబ్బారాయుడు ప్రసంగిస్తూ పట్టణాభివృద్ధిలో ఈ తీరు విధానం ఒకటి లేకపోవడంవల్లనే, పట్టణాలు, అస్తవ్యస్తంగా, అశాస్త్రీయంగా విస్తరించాయని, కేంద్రకత్తవంటి పట్టణాలు అస్థితికి వచ్చాయని. దానిని పునర్నిర్మాణం చేయడానికి ఎన్నివందల కోట్ల రూపాయలు వెచ్చించినా వార్యంకాదన్నది. ఆ పూర్వం లోనే బొంబాయిపట్టణం పుందనిఅన్నారు. హైదరాబాద్ నగరానికి అటువంటి దురవస్థ ఎట్టకుండా చూడవలసిన బాధ్యత పట్టణాభివృద్ధి సంస్థ తీసుకోవాలని అన్నారు.

హైదరాబాద్ నగరంలోని ప్రాచీన, చారిత్రాత్మక కట్టడాలను, పరిరక్షించేందుకు ఒక ఆర్ట్ కమిషనును నియమించే అవకాశం వుందని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు.

టౌన్ ప్లానింగ్ డైరెక్టరు శ్రీ వెంకట రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

షోలాపూర్ - వాడీ మార్గంలో లోపాల పునరుద్ధరణ

హైదరాబాద్, నవంబరు 1— అధిక వర్షాల ఫలితంగా షోలాపూర్—వాడీ సెక్షన్‌లో బాగమ్మారీ—బరోటీ స్టేషన్ల మధ్య నున్న దెబ్బతిన్న రైలు మార్గాన్ని బాగు చేయడం జరిగిన ఫలితంగా నేటి ఉదయం నుంచి ఈ మార్గంలో రైళ్ళ రాకపోకలు మామూలుగా జరుగుతున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు.

అత్యంత వైభవోపేతంగా రాష్ట్రావతరణోత్సవాలు

హైదరాబాద్, నవంబరు 1— ఆంధ్ర ప్రదేశ్ అవతరణ 19వ వార్షికోత్సవం, పంచాయతీరాజ్ సంస్థల రజతోత్సవాల సందర్భంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు చెప్పదగ్గ ఎత్తున వేడుకలు చేసుకున్నారు. ఎత్తైన కవిత్కరణలు, తోరణాలు, ఆర్చీలు ఏర్పాటుచేయడంతోపాటు విద్యుద్దీపాలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పండుగ వాతావరణం ఏర్పడింది.

రాష్ట్ర రాజధానిలో లెజిస్లేచరు భవనంతోసహా ప్రభుత్వ భవనాలన్నింటిని గత రాత్రి నుంచి విద్యుద్దీపాలతో అలంకరించారు.

ప్రధాన మంత్రి కొత్త ఆర్థిక కార్యక్రమం ప్రాతిపదికగల, పంచాయతీరాజ్ సంస్థలు సాధించిన విజయాలతో కూడిన వివిధ వినాదాలలో, జంట నగరాలలోని అన్ని ప్రధాన వీధులలో పెద్ద ఆర్చీలను నిర్మించారు.

ఈనాటి కార్యక్రమాలలో ముఖ్యమైనది చరిత్రాత్మకమైన టాంక్‌బండ్ పై హైదరాబాద్ పట్టణ అభివృద్ధి సంస్థకు ప్రారంభోత్సవం చేయడం.

ఇంగ్లీషు, భాషా పత్రికలతోసహా అన్ని స్థానిక వార్తాపత్రికలు ఈ సందర్భంగా అక్షరజీయంగా ప్రత్యేక సంచికలు వెలువరించాయి.

పోలీసులచే ఆక్రమణ దత్తత

నగరశివార్లలో సెంట్రల్ పోలీసు లైన్స్‌కు సమీపంలో వున్న చిన్నగ్రామం ఆక్రమణ దత్తత పథకం క్రింద పోలీసులు నేడు దత్తత చేసుకోవడంతో రాష్ట్రంలో దత్తు చేసుకున్న గ్రామాలలో మొదటిది అయింది.

ఈ పథకం క్రింద పోలీసుల సహకారంతో గ్రామస్థులు శ్రమదానం ద్వారా డ్రయినేజీ, రక్షిత మంచినీటి సదుపాయం, గ్రామం చుట్టుపక్కల పరిశుభ్రత కల్పన వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పించడానికి కృషి చేస్తారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి సాంఘిక కార్యక్రమాలలో పాల్గొనడంవల్ల పోలీసులు నేరస్తులకు ఆ రెసు చేయడానికే గాక, ప్రజల సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడానికి కూడా పున్నారన్న భావం ప్రజలలో కలగడమే కాకుండా, తమ ప్రతిష్ఠ పెంచుకోడానికి కూడా వీలుకలుగుతుందన్నారు.

దేశం మొత్తంమీద కొత్తగా మరి 32 రైళ్లు

న్యూఢిల్లీ, నవంబరు 1— దేశం మొత్తంమీద 32 కొత్త రైళ్ళకు ప్రవేశ పెట్టడం జరిగింది. అలాగే 182 రైళ్ళ వేగాన్ని పెంచారు. ఈ వివరాలు నేటి నుంచి అమలులోనికి రానున్న కొత్త టైం టేబిళ్ళలో పేర్కొన్నారు.

వేగం పెంచిన 182 రైళ్ళలో 52 రైళ్ళు ఎక్స్‌ప్రెస్, మెయిల్ (ట్రయిన్స్). ఈ కొత్త చేర్పులవల్ల రోజుకు 8069 కిలో మీటరేజి పెరుగుతుంది.

ఈ నెల 8, 9 తేదీలలో ఫాసిస్టు వ్యతిరేక రాష్ట్ర మహాసభ

హైదరాబాద్, నవంబరు 1— ఫాసిజానికి వ్యతిరేకంగా రాష్ట్ర మహాసభ నవంబరు 8, 9 తేదీలలో జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ సభకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సభ సన్నాహాల కమిటీ చైర్మన్, రెవిన్యూ శాఖామంత్రి శ్రీ పి. నరసారెడ్డి నిన్న పత్రికలవారితో మాట్లాడుతూ, రెండు వేలమందికి పైగా ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటారని అంచనా వేస్తున్నామని చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా, సి. పి. ఐ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు, అఖిల భారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీసత్పతి, కేంద్ర మంత్రులు శ్రీ కె. వి. రఘునాథ రెడ్డి, శ్రీ కె. ఆర్. గణేశ్ ఈ మహాసభలో ప్రసంగిస్తారు.

హిందూస్తాన్ టైమ్స్ ఎడిటర్‌గా శ్రీ కరేకర్

న్యూఢిల్లీ, నవంబరు 1— "హిందూస్తాన్ టైమ్స్" పత్రిక సంపాదకునిగా శ్రీ హరిజ్యాయక్ కరేకర్ నేడు పదవీ స్వీకారం చేశారు.

1963 లో అసంబద్ధార్ పత్రికా విలేకరిగా జర్నలిస్టు జీవితాన్ని ప్రారంభించిన శ్రీ కరేకర్ టైమ్స్‌లో అసిస్టెంట్ ఎడిటర్‌గా కూడా పనిచేశారు. తమకు వయస్సు 37 సంవత్సరాలు.

దీపావళి సందర్భంగా హైదరాబాద్‌లో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, నవంబరు 1— దీపావళి పండుగ సందర్భంగా రోడ్లపైన, ప్రభుత్వ స్థలాలందు టాపాసులు పేలరిచేయడాన్ని నవంబరు 1వ తేదీనుంచి నాల్గవ తేదీవరకు నిషేధించినట్లు పోలీసు కమిషనర్ నిన్న ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ ఉత్తర్వు అల్లంఘించినవారిపై తగు చర్య తీసుకుంటారు.

పర్భాలు జిల్లా గ్రామంలో ఒక వ్యక్తి హత్య

హైదరాబాదు, నవంబరు 1— గ్రామ పంచాయితీ ఎన్నికలలో జరిగిన తగాదాలో లొమ్మిదిమంది కలసి ఒక వ్యక్తిని హత్య చేసిన సంఘటనకర్నూలు జిల్లాలోని నాగలపురం గ్రామంలో మొన్న వారం రోజుల క్రితం జరిగినట్టు, పోలీసు ప్రధానకార్యాలయానికి ఆలస్యంగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

అత్త, మామలుగా శ్రీ చల్లా, శ్రీ జలగం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడు మామ, అత్తల పాత్రలు ధరించారు.

పట్టణాభివృద్ధి సంస్థ అవిష్కరణ సందర్భంగా బర్కిలీహాల్ వద్ద జరిగిన సభలో ముఖ్యమంత్రి, మునిసిపల్ వ్యవహారాల మంత్రి మధ్య జరిగిన సరసోక్తులలో ఈ విషయం వ్యక్తమైంది.

సభకు అధ్యక్షతవహించిన శ్రీ చల్లా సుబ్బారాయుడు ప్రసంగిస్తూ, ఈ సంస్థ అవతరణతో నాకు ఒక కొత్త కోడలు వచ్చింది అధ్యక్షురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి వైపు చూస్తూ అన్నారు.

ఇతర ప్రాంతాలలో జరిగిన అనుభవం దృష్ట్యా, మునిసిపల్ శాఖ, గృహ నిర్మాణ సంస్థ, పట్టణాభివృద్ధి సంస్థల మధ్య పోట్లాటలు తెచ్చుకొనవద్దని, తమ సంస్థల నిర్వహణాధికారులను శ్రీ సుబ్బారాయుడు హితవు చెబుతుండగా, ముఖ్యమంత్రి జోక్యం కల్పించుకొని, అత్తగారు, మీరు తగాదాలు రాకుండా చూడండని సరసంగా అన్నారు. వారి మామగారిగా, తగినంత డబ్బు తనకు అందిస్తే, వివాదాలు రాకుండా పని జరుగుతానని శ్రీ సుబ్బారాయుడు ఉపన్యసించింతో, సభంతా గొల్లున నవ్వింది.

లక్ష రూపాయల విలువైన రైల్వేసామగ్రి పట్టివేత

సికిందరాబాద్‌లో పాతఇనుము అమ్మే షాపులపై పోలీసులు జరిపిన దాడులలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— సికిందరాబాద్‌లోని నల్లకుంట ప్రాంతంలో రెండు రద్దు ఇనుము అమ్మే డిపోలనుంచి అధికారులు గత రెండు రోజులలో లక్ష రూపాయలు విలువైన, ఆధునికమైన, విలువైన రైల్వే సామగ్రిని పట్టుకున్నారు.

సికిందరాబాద్ మార్కెట్ పోలీసులు గత నెల 30 31 తేదీలలో రెండు డిపోలపై ఆకస్మికంగా దాడిచేసి, అక్రమంగా నిల్వఉంచిన రైల్వే ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఇవి ఎంతో భారీదైనవి, అరుదుగా లభించేవి.

పోలీసులు దాడిచేసిన రెండు డిపోలలో ఒకటి ఇటీవల మీసా క్రింద అరెస్టయి, తర్వాత విడుదలైన రద్దు ఇనుము వ్యాపారిది.

స్వాధీనం చేసుకున్న రైల్వే సామగ్రి అంతా ఎనికివచ్చేదేనని, వాటిలో కొన్ని కొత్తవని పోలీసులు చెప్పారు.

ఈ రైల్వే సామగ్రి వివిధ ప్రాంతాల నుంచి దొంగతనంచేసి తీసుకువచ్చిన వని, డిపో యజమాని ఇంతా చట్ట వ్యతిరేక చర్యలు కొనసాగిస్తున్నాడని పోలీసులు విశ్వసిస్తున్నారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌వారు నవంబర్ ఒకటినుంచి బొంబాయి, బెంగాలు మధ్య రోజువారీ సర్వీసును నడపనున్నట్టు హబ్లీ వార్త.

లేవీ చెల్లించని రైతులపై కేసుల ఉపసంహరణ

హైదరాబాద్, నవంబరు 1— ధాన్యం ప్రొక్యూర్‌మెంటు ఉత్తర్వుల క్రింద లేవీ ధాన్యం చెల్లించని రైతులపై లోగడ పెట్టిన కేసులను ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులను పంపడం జరిగింది.

నవంబర్ 5 వ తేదీన గవర్నర్ ఢిల్లీ పయనం

హైదరాబాద్, నవంబరు 1— రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఓబులరెడ్డి నవంబరు అయిదవ తేదీన విమానంలో ఢిల్లీ వెళ్ళి, ఏడవ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

విద్యా వ్యవహారాలపై జాతీయ సదస్సు

హైదరాబాద్, నవంబరు 1— విద్యారీ వ్యవహారాలపై ఇక్కడ జరుగనున్న జాతీయ సదస్సు డిసెంబరు ఒకటినుంచి మూడవ తేదీవరకు నాగార్జునసాగరు ఇంజనీరింగు కళాశాలలో జరుగుతుంది.

జంటనగరాల అభివృద్ధికి రానున్న అయిదేళ్లలో అయిదుకోట్ల కేటాయింపు

పట్టణాభివృద్ధి సంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— కేంద్ర ప్రభుత్వం సమగ్ర పథకం క్రింద జంటనగరాలను మంజూరుచేసిన పదికోట్ల రూపాయలతో అయిదుకోట్ల రూపాయల అయిదేళ్లలో పట్టణాభివృద్ధి సంస్థను కేటాయించగలమని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలిపారు.

ప్రస్తుతం 66 శాతరపు మైళ్ళ విస్తీర్ణంగల జంటనగరాలను అస్తవ్యస్తతనుంచి తీసుకువచ్చేందుకు 200 శాతరపు మైళ్ళ విస్తీర్ణం వరకు ప్రణాళికాబద్ధంగా, అనువైనవిధంగా తీర్చిదిద్దడానికి ఏర్పడిన పట్టణాభివృద్ధి సంస్థకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

హైదరాబాద్ నగరంలోని ప్రాచీన, చారిత్రాత్మక కట్టడాలను, పరిరక్షించేందుకు ఒక ఆర్ట్ కమిషనును నియమించే అవకాశం వుందని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు.

టౌన్ ప్లానింగ్ డైరెక్టరు శ్రీ వెంకట రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కింగ్‌కోటి భవనాలను స్వాధీనం చేసుకొని పట్టణాభివృద్ధి సంస్థకు అప్పగించాలని మేము సూచన చేశాం. దీనిని ప్రస్తావిస్తూనే విషయమై అధ్యయనం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంతోను సంప్రతించగలమని ముఖ్య మంత్రి హామీనిచ్చారు.

పట్టణాభివృద్ధి సంస్థ తమ కార్యకలాపాలను హైదరాబాద్ పట్టణం అభివృద్ధికి కృషిచేయడంలో దృష్టిని కేంద్రీకరించాలని, ప్రభుత్వం ఛాలీ స్థలాలను గృహ నిర్మాణ సంస్థ, పట్టణాభివృద్ధి సంస్థ తీసుకోవాలని ఆయన సూచించారు.

సభాధ్యక్షులు శ్రీ పుల్లా సుబ్బారాయుడు ప్రసంగిస్తూ ఇప్పటికే వారికి సమతి పొందడం కల్పించినదానికి ప్రభుత్వం ఛాలీ స్థలాలను పంచిపెట్టే కార్యక్రమాన్ని పట్టణాభివృద్ధి సంస్థద్వారా జరిపించాలనిచూచిం దాడు. అభివృద్ధిలేనిపక్షంలో అప్రాంతంలో కొత్త దురికివాడలు తలెత్తి, కొత్త సమస్యలు ఉత్పన్నం కాగలవని హెచ్చరించారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఆధ్వర్యంలోని పథకాలలోగాని, ప్రయివేటు పథకాలలు కాని సెక్టులు ఇవ్వడంలోగాని, ఆయా శాఖల పద్ధతులు లేకుండా చూడాలని, బాధితుల అభీష్టంగా పట్టణాభివృద్ధి సంస్థ వుండాలని తమ్మిక్కడైనా అధికారాలు ఇవ్వాలని శ్రీ సుబ్బారాయుడు సూచించారు.

పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి బి. సరోజినీ పుల్లారెడ్డి ప్రసంగిస్తూ తమ సంస్థకు ప్రజల సహకారం సహకారాలు అందించాలని విజ్ఞప్తిచేశారు.

సంస్థ సభ్యులు డిప్యూటీ స్పీకర్ శ్రీ సయ్యద్ రహమత్ అలీ, శ్రీ లక్ష్మీ నారాయణయాదవ్, శ్రీ నాగం కృష్ణారావులు ప్రసంగించారు.

సంస్థ డిప్యూటీ చైర్మన్ డాక్టరు వి. కె. దాదా తొలుత స్వాగతం చెబుతూ, పట్టణాన్ని పునః నిర్మించడం, పురపాలక సంఘం పరిధులను పెంచవలసి కొత్త పట్టణాలను అభివృద్ధిచేయడం సంస్థ నిర్వర్తించవలసిన ప్రధాన కార్యక్రమమని అన్నారు.

ఈ సంస్థ పేదవారి కొరకు కొత్త నిర్మాణం, మూడు, నాలు, ద్విగుణ గృహనిర్మాణాల పథకం, పాలకుల్లో కార్యక్రమాలు చేపట్టగలమని తెలియజేశారు. స్థూలంగా తమ సంస్థ అధ్యక్షురాలు జరుగుతున్న కార్యకలాపాలను శ్రీ దాదా వివరించారు.

మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ ఎస్. నరేంద్రబాబు వందన సమర్పణ చేశారు.

'తీర్పు'

1. మనుగడ్డ మంచివాళ్ళంటూ మెచ్చుకుంటున్న ప్రయోగమే పట్టాభిరావు "తీర్పు"
2. ఉచిత విలువలు తెలుసుకోగలిగిన ప్రతీవారి హృదయంలో చిరకాలం నిలిచిపోయే దృశ్య కావ్యము "తీర్పు"
3. పట్టినవాళ్ళను పట్టుకుని, నవ్వేవాళ్ళను నవ్వించే మన సమాజంపట్ల విశ్వేశ్వరరావు చేసిన ప్రయోగమే "తీర్పు"

ఓమ్
యుగయుగాల సత్యమ్

రామాయణములో సీతను రావణాసురుడు లంకకు ఎత్తుకునిపోయినా నానా దుర్భాషలతో అవమానపర్చినందుకుగాను ఫలితం సర్వనాశనాలతో స్వర్గసౌఖ్యాలను అనుభవించే అలకాపురం యావత్తూ సర్వనాశనమైనది. భారతంలో దుర్యోధనుడు ద్రౌపదిని కౌరవసభలో చీరలు పట్టి అవమానపర్చినందుకుగాను తుదకు భారత యుద్ధము జరిగి కౌరవ సామ్రాజ్యము సర్వనాశనమైనది.
కారణమేమంటే స్త్రీని అప్పుడు ఇప్పుడూ ఎప్పుడూకూడ అవమానపర్చటం మంచిదికాదు. అది అల్లకల్లోలాలకు దారితీస్తుంది. శాంతి అనేది అల్లకల్లోలాలలో మనకు లభించదు. ప్రతి పాపికి బుద్ధి ఇచ్చినది శ్రీ. తల్లిని పూజించే తనయులే నిజమైన శాంతిని పొందగలరు. అమ్మల గన్నయమ్మ ఆగస్ ఆ పరమేశ్వరిని ప్రతి నిత్యం అంబికా దర్బార్ బత్తి ధూపముతో ధ్యానించి నిజమైన శాంతిని పొందండి. అంబికా దర్బార్ బత్తి పరిమళం ఆ జగన్మాతకు చాలా ఇష్టం.

అంబికా దర్బార్ బత్తి తయారుచేయువారు :

AMBICA DURBAR BATHI

అంబికా కెమికల్ ప్రోడక్ట్స్ (రిజిస్టర్డు)
పవడపేట, అసనూయ భవన్, ఏలూరు.
పోస్టు నెం. 216. గ్రామ్ : "AMBICA"
SUVARNA

1975 నవంబరు 2 ఆదివారం	1975 నవంబరు 3 సోమవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర ఆశ్వయుజ బ॥ పంచమి: రా॥ 9-46 వరకు తః రా॥ 1-56 వర్జ్యం: ఉ॥ 11-57 నుంచి 12-45 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర ఆశ్వయుజ బ॥ అమావాస్య: పా॥ 6-38 స్వాతి: రా॥ 11-30 వ: ఉ॥ 7-58 నుంచి 9-24 వరకు; మరల తె॥ 5-37 వు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

శుష్క వివాదం

మహాభారత యుద్ధం నిజంగా జరిగిందా, లేదా? జరిగితే, ఎప్పుడు జరిగింది?

ఇటీవల ఈ ప్రశ్నలు మన పండిత లోకాన్ని విశేషంగా ఆకర్షిస్తున్నాయి. పత్రికల ద్వారా వాటోపవాదాలు జరుగుతున్నాయి. కాని, ఎవరి వాదాలు వారివే అవుతున్నవితప్ప, నిగ్గుతేలడం లేదు; తేలగలదని ఆశించడం కూడా అనవసరం..

నిజానికి ఈ వివాదం చాలా కాలంగా వున్నదేతప్ప, కొత్తది కాదు. అసలు మన పూర్వులకు — పాశ్చాత్యులకున్నట్టుగా — చారిత్రక దృక్పథమే లేదు. ఉన్నది పౌరాణిక దృక్పథం మాత్రమే. అందువల్లనే, మన పూర్వచరిత్రలో పెద్ద అంశాలు ఈనాటికి కూడా సందిగ్ధంగానే మిగిలిపోయాయి. అయినప్పుడు, మహాభారత చారిత్రక సత్యాసత్యాల విషయం అగమ్యగోచరంగా వుండిపోవడంలో వింత లేదు.

మహాభారత యుద్ధం క్రీస్తుపూర్వం అయిదు వేల ఏళ్ళనాడు జరిగిందని, మూడువేల ఏళ్ళనాడు జరిగిందని, 1400 సంవత్సరాలనాడు జరిగిందని, 900 సంవత్సరాలనాడు జరిగిందని విభిన్న వాదాలు ఇదివరకు నుండి వున్నవే. ప్రస్తుత వివాదంలో పేర్కొనిన పండితులు కూడా ఈ వాదాలకు అటు తిప్పి, ఇటు తిప్పి మనుష్యాలోచనకు తప్పితే కొత్తగా చేసేదేమీ కనబడదు.

ఈ వివాదాన్ని కొత్తగా లేవనెత్తి, రేకెత్తించినవారు చరిత్రకారుడు శ్రీ ఎ. సి. సర్కార్. ఆయన మహాభారతాన్ని చాల వరకు కల్పితంగా కొట్టివేశారు. ఆ యుద్ధం జరిగివుంటే, అది రెండు తెగల మధ్య జరిగిన చిన్న కలహమైవుంటుందని, ఆ ఉదంతాన్ని తర్వాతి తరాలవారు గోరంతలు కొండంతలుగా పెంచివేశారని ఆయన వాదం. దీన్ని పురావస్తు శాస్త్రవేత్త శ్రీ సాంకాలియా సమర్థించారు.

సనాతనవాదుల వాదం ప్రకారం మహాభారతయుద్ధం క్రీస్తుపూర్వం 3100 ప్రాంతంలో జరిగివుండాలి. దీనికి వారు ఏవేవో జ్యోతిష విషయాల ఆధారాన్ని చూపిస్తున్నారు. కాని, ఇది నిజమైతే బుద్ధుడిని క్రీస్తుపూర్వం 1800 ప్రాంతానికి జరపవలసి వస్తుందని, హరప్పా, మొహంజొదారోల పద్ద బయల్పడిన చారిత్రక విషయాలు కూడా ఈ వాదం విరుద్ధమైనదని చరిత్రకారుల వాదం. క్రీస్తుపూర్వం 1400 ప్రాంతంలో ఆ యుద్ధం జరిగినదన్న వాదం కూడా నిలవదని, బహుశా క్రీస్తుపూర్వం 1000—900 ప్రాంతంలో జరిగివుండవచ్చునని పురావస్తు శాస్త్రవేత్తల అభిప్రాయం.

ఏదైనా, ఇది నిజానికి వివాదంగా కనబడక మానదు. మహాభారతం యథాతథంగా జరిగిందని నమ్మే చాలమందులు ఎన్ని చారిత్రక నిదర్శనాలైనా మార్చలేవు. ఇవి చారిత్రకమైనా, ఇప్పటికంటె స్పష్టమైనా, ఆధారాలు లభించేవరకు దాని కాలనిర్ణయాన్ని చేయజూపడం అసమంజసం.

ఈ వాదోపవాదాలు ఎలా వున్నా, ఒక గ్రంథంగా మహాభారతానికి భారతీయ జీవనంపై, సంస్కృతిపై, సాహిత్యంపై, చింతనపై కల ప్రభావాన్ని విస్మరించరాదు. అది మనలో ఎనిమిదివేల సంవత్సరాలుగా ప్రారంభమై అనేక శ్లోకాలలో ప్రారంభమై అనేక శ్లోకాలలో పెరిగిన గ్రంథం. అందువల్ల, దానిలో ఏ కొద్దిగానో చారిత్రక యథార్థం వుండవచ్చునేమోగాని, యుగాలినదాన్ని కల్పిత కథగానే పరిగణించాలి. అలా కల్పిత కథగా పరిగణించినంతమాత్రాన దానిలోని విలువ తగ్గదు. సాహిత్యంగా దాని విలువ దానికి వుంటుంది. యథార్థంగా జరిగిందనుకునే, దానికి ఆ విలువ వచ్చినదనుకోవడం పిడివాదం. యథార్థంగా జరగకపోయినా, సామాజిక దృక్పథంపై, చింతనపై ప్రభావాన్ని నెరపిన గ్రంథాలు ప్రపంచంలో ఎన్నెన్నో. దాని కోవకు చెందినదే మహాభారతం.

సంగ్రహ వార్తలు

కువైట్‌కు మరి వంద బస్సుల ఎగుమతి

న్యూఢిల్లీ, నవంబరు 1— కువైట్‌కు అదనంగా మరి వంద బస్సులను ఎగుమతి చేయడానికి ఒప్పందంపై సంతకాలు చేయడం జరిగింది. 120 బస్సుల సరఫరాకు ఇదివరకే ఒప్పందం జరిగింది. ఈ బస్సుల విలువ 3 కోట్ల 25 లక్షల రూపాయలు.

శ్రీలంకలో ఇండియా నూతన హైకమిషనర్

న్యూఢిల్లీ, నవంబరు 1— విదేశ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ గుర్‌బచన్‌సింగ్ శ్రీలంకలో ఇండియా నూతన హైకమిషనర్‌గా నియమితులైనారు.

స్వేచ్ఛామార్కెట్ చక్కెర ధర 5 రూపాయలు హెచ్చింపు

న్యూఢిల్లీ, నవంబరు 1— స్వేచ్ఛామార్కెట్ చక్కెర విక్రయ ధరను నవంబరు నెలకు క్వింటాలుకు 305 నుంచి 310 రూపాయలకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించుకొన్నది.

వరదలకు గురైన రాష్ట్రాలకు ప్రపంచ సంస్థ సహాయం

న్యూఢిల్లీ, నవంబరు 1— వరదలకు గురిఅయిన బిహార్, గుజరాత్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు 9 కోట్ల 60 లక్షల రూపాయల మేరకు ఆహార పదార్థాలను ప్రపంచ ఆహార కార్యక్రమం కింద అందజేయడానికి ఒప్పందం కుదిరినది.

దక్షిణాఫ్రికాకు పెట్రోల్ సరఫరా నిలిపివేతకు సూచన

న్యూయార్క్, నవంబరు 1— జాతి వివక్షత విధానాలను అనుసరిస్తున్న దక్షిణాఫ్రికాకు పెట్రోల్ సరఫరాపై ఆంక్షలు విధించాలని కోరుతూ ఐక్యరాజ్య సమితి రాజకీయ కమిటీలో లిబియా ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

స్పానిష్ సహారా సమస్యపై మాడ్రిడ్‌లో చర్చలు

మాడ్రిడ్, నవంబరు 1— స్పానిష్ సహారా సమస్యపై మొరాక్కో, మౌరిటానియా విదేశాంగ మంత్రులు వైయిడ్ ప్రభుత్వ కొత్త కర్తలు ముగించుకొని కన్న రాత్రి స్వదేశాలకు తిరిగివెళ్ళారు.

కర్ణాటకలో జరిగిన మోటార్ల, ముఖ్యంగా స్కూటర్ల, కార్ల దొంగతనాలలో అధిక భాగం బెంగుళూరులో సంభవించినవేనని బోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ సి. వి. ఎస్. రావు చెప్పారు.

ఆర్థిక స్తోమత లోపించిన పంచాయతీరాజ్ సంస్థలు

(నిన్నటి సంచిక తరువాయి)

పంచాయతీ రాజ్య సంస్థలు ప్రజాస్వామ్య సుస్థిరత్వానికి ప్రథమ సోపానాలుగా పరిగణింపబడుతున్నవి. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నుకొనేవారికి కీన్నికైన వ్యక్తిగాని, వ్యక్తులుగాని బాధ్యత వహిస్తాడు. ఎన్నుకొనేవారికి తాము ఎన్నుకున్న వ్యక్తిమీద విశ్వాసం సడలినప్పుడు దించే అధికారం వుండడం కూడా ప్రజాస్వామ్య సంప్రదాయం, ప్రధానిగాని, ముఖ్యమంత్రిగాని, పార్లమెంటు, శాసనసభల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు రాజీనామా ఇవ్వడం ప్రతి ప్రజాస్వామ్యంలోను అనుసరిస్తున్న విధానమే. అయా పదవులకు సుస్థిరతను కల్పించడంకోసం ఆ విశ్వాసాన్ని ప్రకటించే హక్కును వదులుకోవడంలేదు.

ప్రభుత్వం తలపెట్టిన సవరణబిల్లులను పరిశీలించినపుడు ఈ ప్రజాస్వామ్యపు సత్సంప్రదాయాన్ని పాటించినట్లు కనబడదు. ఉదాహరణకు, సమితిలోని గ్రామ పంచాయతీ సభ్యులందరిచేత ఎన్నుకోబడిన సమితి అధ్యక్షుడు అలా ఎన్నుకొన్న సభ్యులకు ప్రత్యక్షంగా బాధ్యుడు కావడం లేదు. గ్రామ పంచాయతీ సభ్యులు సమితి సభ్యులు కాదు. విశేషించి సవరణ బిల్లుల ప్రకారం అవిశ్వాస తీర్మానం. నేరుగా ఎన్నికైన అధ్యక్షులకు వర్తించదు కాబట్టి పంచాయతీ సమితి సభ్యులు కూడా అవిశ్వాసం ప్రకటించడానికి వీలులేదు. ఒక వేళ అటువంటి అవకాశమే యిస్తే అధ్యక్షుని ఎన్నుకొనే మెజారిటీ సభ్యులు (పంచాయతీ సభ్యులు) ఒకరైతే, దించే అవకాశం మరొకరికి ఇచ్చినట్టవుతుంది. ఇక్కడ వైరుధ్యం ఏర్పడుతుంది.

ఇక్కడే పదవికి సుస్థిరత కల్పించాలనే లక్ష్యంతో పదవినే 'నియంత'గా చేసినట్టవుతుంది. అధికారం కేంద్రీకృతమైన ఈ పదవి నియంత్రణ లేనినాడు అధికార దుర్వినియోగానికి దారి తీయవచ్చు. ముఖ్యంగా "అవిశ్వాస" ప్రకటనను ఏదో రూపంలో తాపు యివ్వకపోవడం ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రాలకు, మౌలిక సూత్రానికి విరుద్ధంగా తోస్తుంది.

అయితే, అలా అధికార దుర్వినియోగం జరిగినప్పుడు శౌర్య తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఎప్పుడూ వుందని చెప్పవచ్చు. అట్లనుకునుంచి ప్రజాస్వామ్యం వేరూనడానికి అభిలషించే పదుద్దేశానికి ఈ పద్ధతి దోహదకారి కాదు; కానేరదు.

వచ్చే శాసనసభా సమావేశంలో ప్రవేశపెట్టబోతున్న ఈ సవరణ బిల్లులను గురించి ప్రభుత్వం, శాసనసభ్యులుకూడా ఈ వైరుధ్యాన్ని గురించి పునః పరిశీలించాలి.

ఆర్థిక వనరులు

ప్రధానంగా ఈ సంస్థలు నిర్వీర్యమైపోవడానికి కారణం తగినన్ని ఆర్థిక వనరులు లేకపోవడమే. దక్కుతైన శాశ్వతంగా అవి ప్రభుత్వం మీద ఆధారపడి వున్నాయి. ఆ వచ్చే నిధులు కూడా పరిమితంగా వుంటున్నవి. కాని, తీర్చవలసిన ప్రజావసరాలు బహుముఖంగా విస్తరిల్లినాయి. ప్రతి పైసాను ఈ విధంగా ప్రభుత్వంమీద ఆధారపడితే ఈ సంస్థల శక్తి వాపుమీద్దాలపట్ల ప్రజల విశ్వాసం కుంటుపడగలదని, వీటి పోరాటం, స్వయం పరిపాలన ప్రతిష్ఠకు భంగం వాటిల్లగలదని శ్రీ వెంగళరావు సంఘం. శ్రీ సరసింహం కమిటీ రెండూ అభిప్రాయపడ్డవి. సొంత ఆర్థిక వనరులు పుంతడదేగాక అవి విభజన రీతిలో కూడా వుండాలని భావించినవి.

ఈ సందర్భంలో శ్రీ సరసింహం సంఘం చేసిన సిఫారసులు గమనార్హాలు. అవి—

ఎ) భూమిశిస్తును రెట్టింపుచేసి దానిని ఈ సంస్థలకే ఇవ్వాలి.

బి) భూమి శిస్తుపై సెస్సును రూపాయికి 50 శాతం పెంచి, ఆ మొత్తాన్ని కూడా ఈ సంస్థలకే కేటాయించాలి.

సి) రాష్ట్రంలో వసూలైన అమ్మకం పన్నుపై 50 శాతం సర్చార్జి విధించి తద్వారా లభించే మొత్తంలో 80 శాతాన్ని ఈ సంస్థలకు, మిగిలిన 20 శాతం మొత్తాన్ని మునిసిపాలిటీలకు కేటాయించాలి.

డి) మద్య ద్రవ్యాలను విక్రయించే దుకాణాలకు లైసెన్సు ఫీజుపైన 5 శాతం సర్చార్జి వేసి తద్వారా వచ్చే మొత్తాన్ని పూర్తిగా ఈ సంస్థలకు ఇవ్వాలి.

ఇ) మోటారు వాహనాలపన్ను చట్టం వల్ల లభించే ఆదాయంలో మూడవవంతు మొత్తాన్ని ఈ సంస్థలకు కేటాయించాలి.

ఆదాయం పెరుగుతున్న దాన్ని అనుసరించి ఆర్థిక వనరులను సమకూర్చి ఈ సంస్థల ఆర్థిక పాటవాన్ని పటిష్టం చేయాలి. ఇంతేకాదు. ఈ సంస్థలు లాభదాయకమైన పథకాలు చేపట్టి స్వీయాదాయాన్ని పెంపొందించుటనే పదవిపాయం లనుకూడా కల్పించాలి.

అభివృద్ధికార్యక్రమాలలోనే విపరీతం కావలసిన ఈ సంస్థలు ఆదాయాభివృద్ధి సాధనవైపు దృష్టి మళ్ళించడం శ్రేయోదాయకం కాదన్న వాదన కూడా పరిశీలనీయం. అసలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికే నిధులు కొరవడుగా వున్న ఈ తరుణంలో ఆదాయాన్ని అభివృద్ధి చేయమనే పథకాలు చేపట్టి స్వయం సహాయం చేసుకొనడం ప్రశంసార్హమైన ప్రతిపాదనేగాని, గర్హనీయం కాదు. అదనపు ఆదాయాభివృద్ధి చేసుకొనినవారు పరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవచ్చు.

ఈ సంస్థలపట్ల ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి అభివృద్ధి కార్యక్రమాలేగాక సంక్షేమ సహకార కార్యక్రమాలలో ప్రతి ఒక్కదానిని ఈ సంస్థల అదీనంలోకి తీసుకురావాలి. శాంతి భద్రతలు, న్యాయం, రెవిన్యూ పరిపాలన పంచాయితీల్నిటిని మినహాయించి, సాధారణ పరిపాలన అంతా క్రమంగా ఈ సంస్థలకు అప్పజెప్పాలి. అప్పుడేజాతిపిత మహాత్మా గాంధి కలలుగన్న గ్రామస్వరాజ్యం ఆవిర్భవించగలదు.

—శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు

భీమవరం లేఖ

లయన్స్ క్లబ్ సేవలు

సుమారు 60 వేలమందికి పైగా జనాభాగల భీమవరం పట్టణంలో లయన్స్ క్లబ్ 1970 లో ఏర్పడిన నాటినుంచి సమాజంలో బలహీనవర్గాలకు సకల విధాల సేవచేస్తూ ప్రజల మన్ననలను అమితంగా చూరగొంటున్నది.

ప్రస్తుతం 80 మంది సభ్యులుగల ఈ సంస్థలో చాలమంది యువకులు, డాక్టరు కావడంవలన సాంఘికంగా, విద్యారంగంలోనేగాక వైద్యరంగంలో కూడా అపారమైన సేవలు చేస్తున్నారు.

కట్టుడు ఏర్పరచిన సంవత్సరంలోనే స్థానిక బస్సుస్టాండులో సుమారు 2,500 రూపాయల ఖర్చుతో ఆధునిక సౌకర్యాలతో మహిళలకు ప్రత్యేకంగా విశ్రాంతి గదులను నిర్మించారు.

అదే సంవత్సరం అగ్నిబాధితులకు ఇక్కడకు ఏనిమిది మైళ్ళలోపువున్న కాళ్ళ గ్రామంలో వెనుకబడిన తరగతుల హాస్టల్ విద్యార్థులకు దుస్తులు, చీరెలు, దుప్పట్లు పంచిపెట్టారు. స్థానిక మిల్లుల క్లబ్బు సభ్యులు శ్రీ చూనేపల్లి సుబ్బారావు ప్రతి సంవత్సరం సుమారు ఆరు వేలమందికి అన్నదానం చేస్తున్నారు.

క్లబ్బువారు 25.00 రూపాయలఖర్చుతో మునిసిపల్ వార్డులలో పాలకేంద్రాలను, బస్సు షెల్టర్లను నిర్మించారు.

ప్రతి సంవత్సరం వారు పేద విద్యార్థులకు పెయ్యి రూపాయలు స్కూలదుస్తులుకూడా ఇస్తున్నారు.

ఈ పట్టణంలో వార్డులవారీగా పనిచేస్తూలకు పోలియో వ్యాధి నివారణకు మందులను, కలరా రాకుండా ఇంజక్షన్లను, కోరింత దగ్గుకు ఇంజక్షన్లను, ట్రిపిల్ యాంటిజన్ ఇంజక్షన్లను ఇవ్వడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు.

ముఖ్యంగా మురికివాడలకు మండు ఇతో మొబైల్ యూనిట్‌వారు వెళ్ళి ఉచిత సలహాలను సహాయాలను అందచేస్తున్నారు.

గత సంవత్సరం జిల్లా కలెక్టరు శ్రీ జి. కుమార స్వామిరెడ్డి సలహాలో సహాయంతో 65 వేల రూపాయల ఖర్చుతో ఇక్కడ సుమారు పక్షిరోజులపాటు ఉచిత నేత్ర చికిత్సా శిబిరాన్ని నిర్వహించి, వెయ్యి కన్ను చికిత్సలను చేశారు.

సుమారు 73 సంవత్సరాల వయస్సుగల అబ్రహాం అనే వ్యక్తిని హైదరాబాద్‌కు పంపి, కంటిచూపు రావడానికి ఇతరుల కంట్లను అమర్చడంద్వారా చికిత్స జరిపించారు.

క్లబ్బు సభ్యులు డాక్టరు సుందరరామరాజు, డాక్టరు బాపిరాజు ఏల్లె ప్రాంతాలకు వెళ్ళి కంటివైద్యం చేస్తున్నారు.

ఇటీవలే వారు ఇక్కడకు సుమారు ఎనిమిది మైళ్ళలో వున్న గొల్లవానితిప్పలో నేరగూడుపాడు, దేవ్యూంతిప్ప, పాతళ్ళమెర్క తదితర వెనుకబడిన గ్రామాలలో నిరు పేదలకు సి.ఎ.డి. కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు డాక్టరు ఎం. ఎస్. శాస్త్రి సలహా మేరకు శిబిరాన్ని నిర్వహించారు.

క్లబ్బు సభ్యులు స్థానిక వాణిజ్యమండలి భవనానికి సుమారు 4 వేలరూపాయలను విరాళంగా ఇచ్చారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌వారి భవన నిర్మాణానికి ద్రవ్య సహాయం చేశారు. కొటికలపూడి గోవిందరావు కళాశాలకు కూడా తగురీతిన వీరు ద్రవ్య సహాయం చేయడానికితీర్మానించారు.

ఈ విధంగా అన్ని రంగాలలో స్థానిక లయన్స్ క్లబ్బువారు కృషి చేయడం ప్రజల ప్రశంసకు పాత్రమైనది.

—"ఆంధ్రజ్యోతి" విలేకరి

పరిస్థితులకు అనుగుణంగా ముస్లింవిద్యాపద్ధతులమార్పు

రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ ఉద్బోధ

లక్నో, నవంబరు 1— ముస్లిములు ముందంజవేసి దేశ పునర్నిర్మాణంలో పాల్గొనాలని ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా సాంప్రదాయిక ముస్లిమ్ విద్యా సంస్థల బోధనాంశాలలో మార్పులు చేయాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ విజ్ఞప్తిచేశారు.

లక్నోలోని దారుల్ ఉలూమ్ నద్వాతుల్ ఉలామా సంస్థ 81వ వార్షికోత్సవం సందర్భంగా పంపిన సందేశంలో ఆయన పై విధంగా అన్నారు.

నద్వాతుల్ ఉలామా, అరబిక్ హిందూ వంటి సంస్థలకు స్వాతంత్ర్య పోరాటంలో అగ్రశ్రేణిలోగా నిలచిన సంప్రదాయం వున్నదని ఆయన అన్నారు.

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు అన్వర్ సాదాత్ ఒక సందేశం పంపారు. ప్రస్తుత పరిస్థితులను సవ్యంగా అవగాహన చేసుకొని సామ్రాజ్యవాదులు రెచ్చగొట్టి కల్పిస్తున్న విచ్ఛిన్నకర ధోరణులను అంతమొందించడానికి ఇటువంటి మహాసభలు తోడ్పడగలవని ఆయన ఆశాభావం ప్రకటించారు.

'81వ వార్షికోత్సవం సందర్భంగా నద్వాతుల్ ఉలామా నాలుగురోజులపాటు జరిగే ప్రపంచ ఇస్లామిక్ మహాసభను ఏర్పాటుచేసింది.

1893 లో ఈ సంస్థ ఏర్పడినది. ముస్లిమ్ మత సంబంధమైన విద్యా పద్ధతులను సంస్కరించే లక్ష్యంతో ఏర్పాటైన ఈ సంస్థ ప్రచురించిన అరుదైన పాత్య గ్రంథాలను వివిధ అరబ్ దేశాలలోని విద్యాసంస్థలకు పైకంతవచ్చి గిస్తున్నాయి.

"తెలుగుతనం ఉట్టిపడే చక్కని తెలుగు చిత్రం"

"ముత్యాలముగ్గు" శతదినోత్సవసభలో ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— శ్రీరామ చిత్రవారి "ముత్యాలముగ్గు" శతదినోత్సవ వేడుకలను నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు.

అయిదు కోట్ల ఆంధ్రుల సమైక్యతను పునరుద్ఘాటించిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా ఈ పండుగ కూడా జరగడం సంతోషంగా వున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

సుదర్శన్ 70 ఎం.ఎం. థియేటరులో జరిగిన ఈ సభకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అవుల సాంబశివరావు అధ్యక్షత వహించారు. చిత్ర నిర్మాతకి తోడ్పడిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు సుప్రసిద్ధ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మెమెంటోలు ప్రదానం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ తండోపతండాలుగా ఈ ఉత్సవానికి వస్తున్న జనసందోహాలను చూస్తూనే అబ్బురపోయాన్ని ఈ చిత్రం ఎంత ఉత్సాహపరిచిందో తెలుస్తుందని అన్నారు.

కొత్త తారలతో ప్రయోగాదం పొందే చిత్రాన్ని నిర్మించిన ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముప్పుందు ఇంతా చక్కని చిత్రాన్ని తీయాలని శ్రీ వెంగళరావు సూచించారు.

శ్రీ అవుల సాంబశివరావు మాట్లాడుతూ పేరులోనే తెలుగుతనాన్ని నింపుకున్న "ముత్యాల ముగ్గు" చిత్రం ముళ్ళపూడి కథలవలె, రావు "రామ్మ"వలె హాయిగా ఆహ్లాదం సాగిందని అన్నారు. కథ పొందే అయినప్పటికి ఎక్కడా తొట్రు పడకుండా, తొందరపడకుండా చక్కని ఎలుకుబడితో రసోత్పత్తితో ఈ చిత్రాన్ని సమర్పించారని ఆయన అన్నారు.

పరిశ్రమకుడికో సుందర ప్రదేశాలను చెక్కిన ఆంధ్రదేశంలోని అందచందాలనే దర్శకుడు, ఛాయాగ్రాహకుడు ఎంతో నైపుణ్యంతో చూపారని శ్రీ అవుల ప్రశంసించారు.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రసంగిస్తూ నటీనటుల ప్రాధాన్యత లేకుండా కథకు ప్రాధాన్యతనిచ్చి ఈ చిత్రాన్ని రావు, రమణలు నిలబెట్టడం చేశారన్నారు.

ఈ చిత్రంలో ఇషాన్ ఆర్య ఎంతో పనితనం చూపారని ఆయన ప్రశంసించారు. రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, కొత్త నటులు కూడా ఎంతో చక్కగా నటించారని, ఆయన అన్నారు.

"మనుంచి ప్రజలు మరింత చక్కని చిత్రాలను ఆశిస్తున్నారు. కాబట్టి మీసాహచర్యాన్ని తప్పుదారి పట్టకుండా జాగ్రత్త పడాలని" శ్రీ రావు, శ్రీ రమణలకు శ్రీ అక్కినేని సలహా ఇచ్చారు.

ముత్యాలముగ్గు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో బహుమతులు గెలుచుకొనగలదన్న ఆశాభావాన్ని శ్రీ అక్కినేని వ్యక్తంచేశారు.

కథారచయిత శ్రీ ముళ్ళపూడి వెంకట రమణ, దర్శకుడు శ్రీ రావుల తమపున ప్రముఖ కవి శ్రీ ఆరుద్ర ప్రసంగించారు.

"ఈ అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో "ముత్యాలముగ్గు" మహిళలకు ఒక కానుక అని ఆరుద్ర కొనియాడారు ఈ చిత్ర నిర్మాణానికి పూర్వం శ్రీ రమణ శ్రీ రావు, నిర్మాత శ్రీ ఎం.వి.ఎల్.లు చేసిన కృషిని ఆయన వివరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 12 థియేటర్లలో శతదినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నందుకు తన సంతోషాన్ని వ్యక్తంచేస్తూ తొలిత చిత్రనిర్మాత శ్రీ ఎం. వి. ఎల్. సరసింహారావు కళాకారులందరికీ పేరు పేరున స్వాగతం పలికారు. డాక్టరు సి. నారాయణరెడ్డి కార్యక్రమానికి వాఖ్యానం చేశారు.

ఈ చిత్రంలో నటించిన రావు గోపాలరావు, శ్రీధర్, కాంతారావు, అల్లు రామలింగయ్య, మాడా వెంకటేశ్వరరావు, సుమారి సంగీత కూడా ప్రసంగించారు.

వీరు కాకుండా ఈ వేడుకలలో శ్రీధరి వారు పాల్గొన్నారు.

శ్రీమతి సూర్యకాంతం, ముక్కామల అప్పా జానార్దనరావు, పద్మప్రియాదు, నాడి రంగారావు, సుమారి జయమాలిని, పాలం, కళ్యాణ, చెన్నారావు, మాస్టర్ మురళి, పి. మురళి, పి. వెంకటేశ్వరరావు.

నటీనటులు, ఛాయాగ్రాహకుడు శ్రీ ఇషాన్ ఆర్య, సంగీత దర్శకుడు శ్రీ కె. వి. మహాదేవన్ మెమెంటోలు స్వీకరించారు.

రాయిత "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" అనే ప్రార్థన గీతాన్ని నివేదనతో గాయకుడు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం పాడారు. సుప్రసిద్ధ కవి డా॥ శ్రీ సంజీవదేవ్ వందన సమర్పణం చేశారు.

కళావని

శ్రీమతి వేదవల్లి అపూర్వ గానం

చక్కని గాత్రం, పలికినంత శాస్త్రజ్ఞానం, మంచి సంప్రదాయం, రంజకమైన బాణీ — వీటికితోడు అవగాహనతోకూడిన పరికరింపుల ప్రక్రియాచాతుర్యం, ఇక కచేరీ అద్యంతం రక్తి కట్టకేమవుతుంది? అట్లే అది 80 వ జేసీ పాయంత్రం సద్గురు సంగీతసభ ఆధ్వర్యాన స్థానిక హనుమంతరాయ గ్రంథాలయం హాలులో గానం చేసిన శ్రీమతి ఆర్. వేదవల్లి తన మృదుమధురమైన గానంతో శ్రోతలను ఎంతగానో ఆకర్షించింది.

కానడవర్ణంతో ప్రారంభమైన ఈ కచేరీలో శ్రీమతి వేదవల్లినాటు, నాయకి, సావేరి, అరహంప్రియ, నాట, కాంభోజి రాగాలలో అంశాలు రసవత్తరంగా గానం చేశారు. సావేరిలో త్రిశ్రగతి కీర్తన "శంకరి"లో ఆమె స్వరకల్పనలో మంచి విద్వత్తు ప్రదర్శించారు అరహంప్రియ ఆలాపనలో తారస్థాయిలో సంధారాలు చాలా రక్తికి ఉన్నాయి. వయోలిన్‌పై సహకరించిన కుమారి ఎ. కళ్యాణకుమారి కూడా అరహంప్రియ. కాంభోజి రాగాలు ప్రతిభతో పలాయించారు. చక్కని లయజ్ఞానం, కృతిపట్ల ప్రదర్శించే శ్రమ యువ వాయులిన కళాకారి జి. ఉమ్మల భవిష్యత్తు ఇంపుంది.

శ్రీమతి వేదవల్లి తదుపరి గానంచేసిన 'పాట' లోని "అన్నపూర్ణే" ఇటీలం ప్రచారంలోకి వస్తున్న పరోక్ష చక్కని ముత్తుస్వామి దీక్షితుల కృతి. తదుపరి ప్రధానాంశమైన కాంభోజరాగంలోని 'ఓ రంగనాయి' గానం చేశారామె. రాగం నింపుగా ఉంది. ముఖ్యంగా 'మాలోక పైనుంచి దుమికిరి' అనేచోట నెఱపు, స్వరకల్పన ఎంతో బాగున్నాయి. ఎంతో పూర్వపంథా పద్ధతిగా సహకారం నిచ్చిన శ్రీ పి. కె. శ్యామసుందర్ ఈ కృతి చివర 'తని' ప్రయోగం. 'సీడీ'గా వాయించారు. కచేరీలో చివరి అంశాలు రాగమాలిక శ్లోకం, రామదాసు, తుమ్మలపల్లి కీర్తనలు. తిల్లాన, సంగీత రసికులకు తృప్తి కలిగించే కచేరీ ఇది.

—"మోహన."

జాతీయ ఆదాయం పెరుగుదల

బొంబాయి, నవంబరు 1— 1973-74లో జాతీయ ఆదాయం 24.5 శాతం పెరిగింది. 1972-73లో కొట్టిపారేసి గణనీయంగానే వున్నదని చెప్పవచ్చు. 1972-73లో జాతీయ ఆదాయంలో పెరుగుదల 8.2 శాతం మాత్రమేవుంది. 1973-74లో జాతీయ ఆదాయంలో ఇంతగా పెరుగుదల కనిపించడానికి పరిశ్రమలు గణనీయంగా పెరగడమే కారణమని చెప్పవచ్చు. రిజర్వుబ్యాంకు 1974 ఆగస్టు బులెటిన్‌లో ఈ వివరం వెల్లడైంది.

జనవాక్యం

మెట్ట పైర్లకు పన్నుల రద్దు

అధిక వర్షాల వలన మెట్ట పైరులు నష్టపోవడం, పెనుగాలి, వేడుకనగ పండలకు తీవ్ర మైన నష్టం వాటిల్లినది.

పంట ఉత్పత్తి తగ్గడమే కాక పండిన పంట ధరలు కూడా తగ్గిపోయినవి. మంచి పరిస్థితి తడిసిన పంట రేటుకు కొనే పరిస్థితి లేదు. వ్యాపారులు తడిసిన పరిస్థితిని తీసికోవడానికి తిరస్కరిస్తున్నారు.

వేడుకనగ పండలు సుమారు ఎకరాకు మూడు వందల రూపాయలవరకు పెట్టుబడి పెట్టినా ఎదిగిన కొద్దీ మెట్ట పైరులు మూడు వర్షాల వరకే తమిరకం పంట చేతికి వచ్చినది. కొన్ని సందర్భాలలో రైతులు పీకుడు కూలి ఎకరానికి వంద రూపాయలను భరించలేక పండలోని సగ భాగం పంచఇవ్వడం కూడా జరిగినది.

పొగాకు, జొన్నపంటి పైరులు చేసు వారికి కూడా పీకుడుకి అధిక వర్షాలకు పాడి. భారి కొలాన్ని అలుకొని రైతులు భయాందోళనలు చెందుతున్నారు.

వేడుకనగ పండకు కమర్షియల్ క్రాప్ టాక్స్ ఎకరాకు ఏడు, తక్కువ నాలుగు రూపాయలు వున్నది. రైతులకు కలిగిన ఈ అనూహ్యమైన నష్టాన్ని ప్రభుత్వంవారు గుర్తించి కమర్షియల్ క్రాప్ టాక్స్‌ను, శిస్తును రద్దుచేయవలసిన బాధ్యత చేస్తున్నాము.

రేపాల బచ్చిరాజు శేషయ్యశాస్త్రి, అధ్యక్షుడు, కృష్ణాజిల్లా కాంగ్రెసు.

పరపతి సంఘాల గుమస్తాల అవస్థలు

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 14 వేల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పనిచేస్తూ సిబ్బందిలేక అధికారి రైతులకు సేవ చేస్తున్నాయి. కాని అందులో పనిచేస్తున్న వేలాదిమంది గుమస్తాలు, తదితర సిబ్బంది చాలీచాలని జీతాలతో దుర్భరమైన దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు.

ఈ సిబ్బందికి పే స్కేలుగాని కరవుభత్యం కాని, పనిగంటలు కాని, పెన్షన్ కాని, సౌకర్యం కాని, ఇన

ఆదివారం అనుబంధం

కమశిక్షణ, కార్యదక్షత మూర్తీభవించిన ఉక్కు మనిషి

సమైక్య భారత నిర్మాత సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్

["ఇండియన్ బిస్మార్క్"గా పెరెన్నికగన్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ శతజయంత్యుత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము—ఎడిటర్].

బొంబాయిలో సాయంత్రం అహమ్మదాబాద్‌లోని ఒక క్లబ్ ఆవరణలో గాంధీజీ ఆధ్యక్షతన సంస్థ ఏర్పాటుచేయబడింది. అప్పుడు అయన పరిచారికలందరి తరిగి వస్తారు. కనుక మీరు వెళ్ళండి వెళ్ళండి అని పంపివేశారు. ప్రత్యేకవాళ్ళని మాత్రమే కట్టించి ఉపన్యాసం వినండి అన్నారు. అందుకు కారణం పట్టణవాసులకు అర్థమైనంత సులభంగా గ్రామీణులకు అర్థమవ్వకపోవటమే అని గ్రహించి అయన ఉపన్యాసాన్ని ఏర్పాటుచేసినట్టు అర్థం చేసుకోవచ్చు.

పటేల్ పట్టుదలకు మారు పేరని ముందే చెప్పబడింది. ఒకసారి అయన కోర్టులో వాదిస్తుండగా, అయనకు ప్రీతిపాత్రమైన పెద్ద కేసులు లేవని ఎవరో అవహేళన చేశారట. అక్కడినుంచి లండన్ వెళ్ళి బారిస్టర్ చదవాలని పటేల్‌కు పట్టుదల పెరిగింది. లండన్ వెళ్ళాడు. బారిస్టరీ పట్టా సంపాదించాడు.

గుండె నిబ్బరానికి పటేల్ మారుపేరు. ఎంతటి క్లిష్టసమయాలలోనైనా అయన కూడా అయన చాటికి తట్టుకోలేక కోర్టును బోర్డ్‌నుంచి అనండేసు హెచ్చరించేంతటి స్థితిలో అయన ఎంతటి సామర్థ్యాన్ని ప్రదర్శించారో అర్థం చేసుకోవచ్చు.

పటేల్ పట్టుదలకు మారు పేరని ముందే చెప్పబడింది. ఒకసారి అయన కోర్టులో వాదిస్తుండగా, అయనకు ప్రీతిపాత్రమైన పెద్ద కేసులు లేవని ఎవరో అవహేళన చేశారట. అక్కడినుంచి లండన్ వెళ్ళి బారిస్టర్ చదవాలని పటేల్‌కు పట్టుదల పెరిగింది. లండన్ వెళ్ళాడు. బారిస్టరీ పట్టా సంపాదించాడు.

గుండె నిబ్బరానికి పటేల్ మారుపేరు. ఎంతటి క్లిష్టసమయాలలోనైనా అయన

సర్దార్ పటేల్

చలించేవాడుకాడు. స్థిరచిత్తంతో ఎలాంటి సంక్షోభ పరిస్థితినైనా అయన ఎదుర్కొనేవాడు.

ఒకసారి పటేల్‌కు అపరేషన్ చేయవలసి వచ్చింది. డాక్టరు మత్తుమందు యిస్తానన్నాడు. అయితే, అయన అందుకు అంగీకరించలేదు. తాను చూస్తూ వుండగానే అపరేషన్ జరగాలని అయనకు కుతూహలం. తప్పనిసరి కాగా. డాక్టరు అంగీకరించాడు. ఏ మాత్రం చలించకుండా, నిబ్బరంగా అపరేషన్‌ను అయన తిలకించాడు. ఫ్లాటిన్ విషయంలో కూడా ఇలాగే జరిగిందని చెబుతారు.

మేరునగధీరుడు సర్దార్ పటేల్. మిన్నువిరిగి మీదపడినా విచ్చిన్నత్వర్యాన్ని అయన విస్మరించేవాడు కాడు. ఒకసారి పటేల్ కోర్టులో వాదిస్తుండగా అయన సతీమణి మరణించినట్టు టెలిగ్రాం వచ్చింది. అయన ఒక్కసారి టెలిగ్రాం చదువుకున్నారు. ఒక్క క్షణంపాటు నిశ్చేష్టుడైనాడు. అంతే! ఆ టెలిగ్రాంను జేబులో పెట్టుకుని తిరిగి వాదాన్ని యథాప్రకారంగా కొనసాగించారు. అయన వాదన ముగిసిన తర్వాత కాని అయన భార్య పోయిన సంగతి కోర్టులోని వారికి తెలియలేదు.

క్రమశిక్షణతంటే పటేల్‌కు ప్రాణం. గాంధీజీ మరణానంతరం నెహ్రూ పటేల్‌లమధ్య విభేదాలు తీవ్రమైనాయి. వ్రరుని కాదనానికి పటేల్ ప్రయత్నిస్తున్నా దని బాధా కొందరు ఆరోపించారు. ఈ ఆరోపణలు, వదంతులు పటేల్‌కు బాధ కలిగించాయి. 1950 ఆగస్టులో కాదోలు ఇందోర్‌లో అయిన ఒక సభలో ప్రసంగిస్తూ "నేను గాంధీజీ శిష్యుణ్ణి, తన వారసుడుగా గాంధీజీ నెహ్రూను నిర్ణయించి వెళ్ళారు. గురుపుత్రుడి భక్తి విశ్వాసాలుగల శిష్యునిగా నేను గాంధీజీ నిర్ణయాన్ని గౌరవించి, నెహ్రూ నాయకత్వాన్ని అనుసరిస్తా"నని చెప్పారు. అదే అయన క్రమశిక్షణ!

సర్దార్ పటేల్ ఏ నిర్ణయం చేసినా, ఉగ్రతతో ఆలోచించి చేసేవారు. ఒక నిర్ణయానికి వస్తే దానికి మరి తిరుగులేదు. నిజాం సంస్థానంలో రజాకార్లు విధ్వంసకరంగా ప్రవర్తిస్తే ఇండియన్ యూనియన్ సరిహద్దులలోని గ్రామాల ప్రజలపై దాడులు చేస్తూవుండే. వారిపై పన్నుపిడుగులాగా పడేవారు. వారిపై ఉక్కుపాదం మోపాలని దేశంలో ఆందోళన ఉధృతమైంది. కాని, ఒక మనిషం ఎరి పాలబడుతుగా వున్న నిజాం సంస్థానంపై దాడిచేస్తే, ముస్లిం రాష్ట్రాలలో ఏలాంటి అలజడి బయలుదేరుతుందోనని సర్దారు ఆలోచించారట. అయితే, పటేల్ నిజాం సంస్థానంపై పోలీసు చర్య తీసుకొనవలసిందిగా ఆదేశించారు. అలాగే కాశ్మీర్ విషయంలో కూడా అయన ధైర్యంగా వ్యవహరించారు.

సర్దార్ పటేల్ 1931లో జరిగిన కరాచీ కాంగ్రెసు అధ్యక్షులు. ఆమహాసభలోనే ప్రాథమిక హక్కుల తీర్మానం ఆమోదించబడింది. కాంగ్రెసు మంత్రులు అయిదు వందల రూపాయల కంటె హెచ్చు జీతం తీసుకొనరాదని తీర్మానించబడింది. కాంగ్రెసు అభ్యుదయ వాదుల దృష్టిని మరింతగా ఆకర్షించడానికి ఈ మహాసభ ఎంతగానో తోడ్పడింది.

1947లో ఇండియాకు స్వాతంత్ర్యం రాగానే అయన ఉపప్రధాని పదవిని, హోమ్, సంస్థానాలు, సమాచార శాఖలను స్వీకరించారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో మతకలహాలవల్ల దేశంలో శాంతిభద్రతలకు భంగం ఏర్పడినప్పుడు వీటికి దారితీసే అవకాశం సంస్థానాలున్నాయి. పోతూ పోతూ బ్రిటిష్ వారు వాటికి స్వాతంత్ర్యం మిచ్చారు. అవి ఇష్టమైతే ఇండియాలోనో, పాకిస్తాన్‌లో చేరవచ్చు. లేకపోతే స్వతంత్రంగానూ వుండవచ్చు. ఈ పితలాటకం వల్లనే అప్పట్లో నిజాం నవాబ్ స్వాతంత్ర్యం ప్రకటించుకోవడానికి ప్రయత్నించడం జరిగింది. జునాగఢ్ సంస్థానం పాకిస్తాన్‌లో చేరింది. ఆ పితలాటకం వల్లనే తేసలు కాశ్మీర్ సమస్య ఏర్పడింది.

ఈ పరిస్థితిని సర్దారు గ్రహించారు. సమైక్యంగా వుండవలసిన భారతదేశంలో అంగ, వంగ, కళింగ, కాశ్మీర్, మూర్ఖరాదీ చస్తున్నారు దేశాలు ఏర్పడ్డింపల్లో లొగడ మనదేశ ఎంతో దుర్బలమై విదేశీ దండయాత్రలకు లొంగిపోయి అయన గుర్తించారు. ఇప్పుడు తిరిగి ఈ అరువందల సంస్థానాలు స్వాతంత్ర్యమిస్తే మనం ఇంత కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యం తుంగనాని నక్కలపాలు చేసినట్టవుతుందని అయనఆందోళన చెందారు.

సంస్థానాలకు మంత్రిగా అయన సంస్థానాధీశులందరిని కలుసుకుని, సామ, దాన, భేద, దండోపాయాలన్నింటిని ప్రయోగించి, పరీ చిన్న సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయడానికి అయా సంస్థానాధీశులచే అంగీకరింపచేశారు. ఒకటిరెండు పెద్ద సంస్థానాలను పరిసర సంస్థానాలతో సమ్మేళనంచేసి ప్రత్యేక రాష్ట్రాలుగా నిర్మించారు. మైసూరువంటి పెద్ద సంస్థానాలను "బి" తరగతి రాష్ట్రాలుగా నిర్మించారు. కొందరిని అదరించారు. మరికొందరిని బెదరించారు. మొత్తంమీద అరు వందల సంస్థానాధీశులను అయన బాకకట్టడంలో పరిపక్వత చేసుకున్నారు. ఈ సంస్థానాలవల్ల ఇండియా చిన్నాభిన్నమై తుక్కలు చింపిన పిస్తరికాకున్నదని ఇండియా శత్రువులు ఆశిస్తున్న సమయంలో వారికి సర్దారీ అశాభంగం కలిగించారు.

ఆ నాడు సర్దార్‌జీరాజనీతిజ్ఞతలో అనేకసమస్యల సమస్యను పరిష్కరించకపోతే మనం చూస్తున్న సమైక్య భారతదేశం ఏర్పడివుండేది కాదు. దేశమంతటా సర్దారీ పెట్టిన భిక్ష, అయన నిర్మించిన సమైక్య పటిష్ట నవభారత సౌధమంతటపై అయన నామధేయం సువర్ణక్షరాలతో లిఖించబడుతుంది.

అయన పట్టుదల, క్రమశిక్షణ, దేశభక్తి ప్రతి భారతీయునికి ఆదర్శప్రాయమైనవి. ఆ గుణగణాలను ప్రతి భారతీయుడు అలవరచుకోవడమే ఈ శతజయంత్యుత్సవాలలో అయనకు మనం సమర్పించగలిగిన సరైన గౌరవాంజలి.

తుర్పాటి కుటుంబరావు

మనిషి ఒక్కడే స్వాతంత్ర్యం సంపాదిస్తే చాలా కావచ్చు!" అంటూ తన మిత్రుని ఆ ఉపన్యాసంవినవలదని వారించాడు.

కామ్. గాంధీజీని ఆ రోజు సాయంత్రం అహమ్మదాబాద్ క్లబ్‌లో అలా అవమానపరచిన ఆ యువకుడు ఒకనాటికి అయనఅనుంగు శిష్యుడు కాగలడని, అతడికాగాంధీజీ "సర్దార్" బిరుదునిస్తారని ఆరోజున అతనిలో ఆ పేరాలలో వాల్లోన్న మిత్రులెవరైనా వూహించివుంటారా?

పటేల్‌కు "సర్దార్" బిరుదు ప్రదానం చేయడం కుతూహలకరమైనదేకాదు— అయిన స్థైర్యదలను, సామర్థ్యాన్ని, కార్యదక్షతను తెలియజేసే సందర్భంకూడా.

ఎడేల్ గుజరాత్‌లోని కైరా జిల్లాకు చెందినవాడు. ఆ జిల్లాలోని బార్డోలీ ప్రాంతం రైతులపై బ్రిటిష్ ప్రభుత్వం విపరీతమైన పన్నులు విధించి, వాడు వాటిని చెల్లిందలజాలక వారి ఇళ్ళు, వాకిళ్ళు, పొలం పుట్రా వేలం వేసేవాడు. బ్రిటిష్ ప్రభుత్వం – పెచుతున్న బాధలు బార్డోలీ రైతులకు దుర్భరమైనాయి.

"సర్దార్జీ మనస్సు చిత్రనవ్వితమైనా, నవ్వు మాత్రం నవనీత సదృశం. బార్డోలీ రైతులను బ్రిటిష్ ప్రభుత్వం పెడుతున్న కడగండ్లు అయన హృదయాన్ని కదిలించాయి.

"పన్నులు చెల్లిందకండి. ప్రభుత్వం ఏమిచేస్తుందోచూద్దాం" అని సర్దారీ బార్డోలీ రైతులకు శంఖారావం పూరించారు. తమ కర్మ ఇంతేనని దిగాలుపడి, కర్తవ్యబోధచేసే నాయకుడు లేక నిరాశతోమగ్గుతున్న బార్డోలీ రైతులలో సర్దారీ విలువ కొత్త జవాన్ని, జీవాన్ని పోసింది. వేలాది బార్డోలీ రైతులు పటేల్ చెంతకు కదిలారు. బార్డోలీ ప్రాంతంనుంచి బ్రిటిష్ అధికారులు ఒక్కసారి కూడా పోలేదు. తత్రాంతంలో బ్రిటిష్ ప్రభుత్వమే స్తంభించిపోయింది. ఎన్నిరోజులు గడిచినా రైతులు చలించలేదు. బ్రిటిష్ ప్రభుత్వం వారిపై విపరీతమైన దమనకాండ ప్రదర్శించింది. కాని, రైతుల అనుంతిదీక్ష సడలలేదు. వారి పట్టువల్ల మొక్కవోలేదు.

"బార్డోలీ సర్దార్"

ఎట్టకేలకు బ్రిటిష్ ప్రభుత్వం దిగివారక తప్పలేదు. ఆ రైతుల కోర్కెలను అది అంగీకరించి పటేల్‌తో రాజీ చేసుకున్నది. యావద్భారతం "సెహస్ పటేల్" అన్నది. అప్పుడు భారతదేశంలో ప్రముఖ దళలో వున్న గాంధీజీ సత్యాగ్రహానికి లభించిన తొలివిజయం అదే కావచ్చు. పటేల్ సాధించిన విజయం గాంధీజీని ఆకర్షించింది. అయన ప్రశంసా పూర్వకంగా పటేల్‌ను "బార్డోలీ సర్దార్" అన్నాడు. భారతస్వాతంత్ర్యోద్యమచరిత్రలోనేమి, స్వాతంత్ర్యానంతరకాలంలోనేమి సంఘర్షణలలోనేమి ప్రముఖ పాత్ర వహించిన వల్లభాయ్‌పటేల్ శతజయంతి ఉత్సవాలే మొన్న అక్టోబరు 31వ తేదీన దేశవ్యాప్తంగా జరిగాయి.

సర్దార్ వల్లభాయ్‌పటేల్ 1875 అక్టోబరు 31వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని, తైరా జిల్లా నడియాడ్ అనే గ్రామంలో జన్మించారు.

చిన్నప్పుడు పటేల్ బాలకాలో ఆకతాయిగా తిరిగేవారు. అయినా, తమ పిల్లలు మాత్రం అయిన ప్రతిభను చూపేవారు. అయినను నాన్నమాట గౌరవించి చిన్నప్పటినుంచి కొద్దిగా చదువు. మెట్రిక్యులేషన్ అయినాక భార్యను తీసుకొని వెళ్ళారు.

స్థితిపరుడైన ఒక్కరుని అయిన పోర్బందర్‌లో ప్లీడరు చేశారు. రైతులు అయితే అయిన ప్రతిభను గుర్తించి అయన పనిచేసే ప్రాంతానికి పిలిపించారు. ప్రభుత్వం వారిపై విపరీతమైన దమనకాండ ప్రదర్శించింది. కాని, రైతుల అనుంతిదీక్ష సడలలేదు. వారి పట్టువల్ల మొక్కవోలేదు.

"బార్డోలీ సర్దార్"

ఎట్టకేలకు బ్రిటిష్ ప్రభుత్వం దిగివారక తప్పలేదు. ఆ రైతుల కోర్కెలను అది అంగీకరించి పటేల్‌తో రాజీ చేసుకున్నది. యావద్భారతం "సెహస్ పటేల్" అన్నది. అప్పుడు భారతదేశంలో ప్రముఖ దళలో వున్న గాంధీజీ సత్యాగ్రహానికి లభించిన తొలివిజయం అదే కావచ్చు. పటేల్ సాధించిన విజయం గాంధీజీని ఆకర్షించింది. అయన ప్రశంసా పూర్వకంగా పటేల్‌ను "బార్డోలీ సర్దార్" అన్నాడు. భారతస్వాతంత్ర్యోద్యమచరిత్రలోనేమి, స్వాతంత్ర్యానంతరకాలంలోనేమి సంఘర్షణలలోనేమి ప్రముఖ పాత్ర వహించిన వల్లభాయ్‌పటేల్ శతజయంతి ఉత్సవాలే మొన్న అక్టోబరు 31వ తేదీన దేశవ్యాప్తంగా జరిగాయి.

సర్దార్ వల్లభాయ్‌పటేల్ 1875 అక్టోబరు 31వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని, తైరా జిల్లా నడియాడ్ అనే గ్రామంలో జన్మించారు.

చిన్నప్పుడు పటేల్ బాలకాలో ఆకతాయిగా తిరిగేవారు. అయినా, తమ పిల్లలు మాత్రం అయిన ప్రతిభను చూపేవారు. అయినను నాన్నమాట గౌరవించి చిన్నప్పటినుంచి కొద్దిగా చదువు. మెట్రిక్యులేషన్ అయినాక భార్యను తీసుకొని వెళ్ళారు.

స్థితిపరుడైన ఒక్కరుని అయిన పోర్బందర్‌లో ప్లీడరు చేశారు. రైతులు అయితే అయిన ప్రతిభను గుర్తించి అయన పనిచేసే ప్రాంతానికి పిలిపించారు. ప్రభుత్వం

ఎడారిలో కలువ పూలు

'ప్రేమగీతలు' చేరులో ఒక వారపత్రికలో సీరియల్‌గా వెలువడి, 'ఎడారిలో కలువ పూలు' అన్నపేరుతో పుస్తకరూపం దరించిన సత్యం శంకరమంచి నవల. కథానాయకుడు గోపాలం అత్మహత్యా ప్రయత్నంలో ప్రారంభం అవుతుంది.

గోపాలానికి తల్లి, తండ్రి, తమ్ముడు, చెల్లెలు అందరూ వున్నారు. లేనివల్లా వ్యక్తిత్వమే. తమ్ముడు శంకరం జులాయి దేశికాడికి అలవాటు పడతాడు. చెల్లెలు సరోజ బాగా వున్నవాడైన అనంతరావు అనే చిన్నవాడిని నమ్మబుని సర్వస్వం అర్పించి గర్భం వరిస్తుంది. తనంటే గౌరవం. తన మీద ఉన్న నమ్మకం కలిగి, ఒకసారి చెళ్ళయిన సీతను, గోపాలం ధైర్యంగా స్వీకరించడం. జీవితంలో ధైర్యంగా మెసలుతూ వున్న సరోజ సాధారణ స్త్రీలా ఏడుపూ కార్చోకుండా ఆత్మవిశ్వాసంతో, నిలదొక్కుకుంటూ సంఘ కోడాలనుంచి చూస్తే సంప్రదాయపు ఎడారిలో ఈ రెండు లక్షణాలు కలువపూలుగానే గోచరిస్తాయి. ఇవి మసకబారిపోతే ఇది చాలా సాధారణమైన నవల.

పేరు వ. తన ఉనికికి గుర్తింపు లేని ఆ ఇంట్లో ఇష్టపడలేక, అన్న "నేను స్వేచ్ఛ" పరిష్కారంగా బాబాను పెట్టుకుంటూ వెళ్ళి రైలుపట్టాలపై తలపెడతాడు. అయితే చివరిక్షణంలో 'గంగన్న బాత' అని ముసలివాడు గోపాలాన్ని బావాడి తనఇంటికి తీసుకొని వెళతాడు. అక్కడ గంగన్న కూతురు సీతతో పరిచయమౌతుంది. గోపాలం చెల్లెలు సరోజను గంగన్న బాత ఇంటికి తీసుకొనివచ్చి పుదుపు పోయినాడు. జులాయి తిరుగుబ్బు తిరిగే శంకరం, సరోజను మోసగించిన అనంతరావును ఒక క్లబ్బులో అనుకోని చీట్లపేకలో అతని యావదాస్తిని రాబట్టుకుని బికారిని చేస్తాడు. ఆస్తిపోవడంతో అనంతరావుకు కబ్బు తెలిసివచ్చుటకి సరోజను తిరిగి చేపడతాడు. పడుపు చేరులో మోసపోయిన సీతను గోపాలం అర్థాంగిగా స్వీకరిస్తాడు.

'ఎడారిలో కలువపూలు' అన్నపేరు నివ దానికి విచిత్రంగానున్నా, ఒకసారి చెళ్ళయిన సీతను గోపాలం ధైర్యంగా స్వీకరించడం, జీవితంలో ధైర్యంగా మోసగించిన సరోజ సాధారణ స్త్రీలా ఏడుపూ కార్చోకుండా ఆత్మవిశ్వాసంతో, నిలదొక్కుకుంటూ సంఘ కోడాలనుంచి చూస్తే సంప్రదాయపు ఎడారిలో ఈ రెండు లక్షణాలు కలువపూలుగానే గోచరిస్తాయి. ఇవి మసకబారిపోతే ఇది చాలా సాధారణమైన నవల.

మారిపోయిన మనిషి

"మారిపోయిన మనిషి" పేరులో వాసిరెడ్డి సీతాదేవి వ్రాసిన ఈ "కొమ్మిడి కథల సంపుటి" కొలిక్షేపాని కి కాదుంతా కొన్ని చోట్ల ఆలోచనలను ప్రేరేపించేవిగా కూడా వుంది.

పుస్తకపు విస్తరం తక్కువగా అనిపించడం వల్ల పుస్తకరూపం విషయం కలిగించడం మంచి వుంటడమే కాదుంతా అసక్తికరంగా కూడా వుంది.

పల్లెటూరిగతి పనుంటాలను, సమాజంలో బాగా అణగారిపోయిన వర్గాలను దృష్టిలో పెంచుకుని, వాటికి సంబంధించిన సంఘటనలను సహజత్వానికి సాధ్యమైనంత దగ్గరగా తీసుకురాడంవల్ల కథలకు నిండుతనం లేకుండింది. ఈ కథలలో ఇంపాలా కొద్దు. ఇంద్రధనుస్సులు లేవు. కష్టాలు, కన్నీళ్ళు, దైనందిన సమస్యలతో కూడిన కథలు ఏకబిగిని చదివింపలేకపోవచ్చునేమో కాని చదివిన తరువాత ఒక్కసారి ఆలోచించేస్తాయనడానికి ఈ కథల సంపుటి ఒక ఉదాహరణ.

(ఎడారిలో కలువపూలు, నవల. రచన: సత్యం శంకరమంచి. 165 పేజీలు. వెల: నాలుగున్నర రూపాయలు. ప్రచురణ: యం. శేషాచలం అండ్ కంపెనీ. సికింద్రాబాద్. మారిపోయిన మనిషి, కథల సంపుటి. రచన: వాసిరెడ్డి సీతాదేవి. 200 పేజీలు. వెల: అరు రూపాయలు. ప్రచురణ: పద్మజ పబ్లికేషన్స్, విజయవాడ-2.)

—బి.ఎస్.



రాశిచక్రం

2-11-75 మొదలు 8-11-75 వరకు

గ్రహస్థితి: మేషంలో రేవు; మిథునంలో బుధుడు. కన్యలో శుక్రుడు, బుధుడు శివ తేదీ వరకు 11 గంటల వరకు కన్యలో తదుపరి తులలో, తుల సూర్య, రాహువులు; మీనంలో గురువు; చంద్రుడు తుల, వృశ్చిక, ధనుస్సులలో.

* * *

వేదుకనగవప్పు నూనెవరకు 4.5 తేదీలలో మందీగా వుంటవి.

మేషం: (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

తలపెట్టిన పనులకు విఘాతాలు వస్తూ ఉంటవి. మీరు నిరుత్సాహపడకుండా, పట్టుదలతో ప్రయత్నాలు చెయ్యండి. అలా చేస్తే, చాలావరకు విజయం పొందగలుగుతారు. కుటుంబంలో కలతలు రేగకుండా మీరు జాగ్రత్తగా మెలగండి. వ్యవహారాలలో హుషారుగా ఉండండి. ధనాదాయం సంతృప్తికరంగా ఉంటుంది. 7, 8 తేదీలలో కార్యసిద్ధి; పుణ్యకార్యాలు.

వృషభం: (కృత్తిక 2,3,4పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు.)

బంధువులతోనైనా, కక్షిదారులతోనైనా చూడాడవలసిన సందర్భాలు వస్తవి. కుటుంబానికి ఉపయోగకరమైన తనిమొదలైనవి కొంటారు. వ్యవహార సంబంధాలలో మీ యుక్తి బాగా ఉపయోగపడుతుంది. ప్రయాణాలు విజయవంతంగా సాగుతవి. విద్యార్థులలో వృత్తిపరమైన ఉద్యోగాలు సంపాదించుకొంటారు. 5, 6 తేదీలలో మిత్ర సంపాదన; వ్యవహారానుకూలత.

మిథునం: (మృగశిర 3,4 పా.,ఆర్ద్ర, పునర్వసు, 1,2,3 పా.)

ఈ వారం చాలా ప్రకాశవంతంగా వుంటుంది. చేతికి తీసుకొన్న పనులు చాలా తొందరగా, అనుకూలంగా పూర్తి అవుతవి. ఇంపైన వస్తువులు సంపాదిస్తారు. కుటుంబులు, సమాజంలో విశ్వసనీయమైన ఉద్యోగాల ప్రయత్నాలు అనుకూలపడుతవి. మిత్రులను కొందరు మాటలలో చోపి చెయ్యాలని చూస్తారు. మీరు జాగ్రత్త. 2, 3 తేదీలలో స్వల్పప్రయాణం. పెద్దలాభం. గొప్ప గౌరవం.

కర్కాటకం: (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

చేతిలో తగినంత డబ్బు మిగులుతుంది. ప్రారంభించిన పెద్దపనులు గౌరవంగా నెరవేరుతవి. ఈ వారం మొదటిసగంలో మీ ఇంట్లో బంధువుల తాకిడి ఎక్కువగా వుంటుంది. సంపంలో మర్యాదలు గౌరవం వస్తుంది. మీరు సంపాదించే ధనం కొంతమేరయినా, అది. మీ జేబులో పడుండా చెయ్యడానికి కొందరు చూస్తారు. అయితే, అది జరుగదు. 3, 4 తేదీలలో స్వల్ప అనారోగ్యం పిల్లవాడికి.

సింహం: (మఘ, పుబ్బ, ఉత్తర 1పా.)

అనవసరతవల్ల తెచ్చుకొన్న చిక్కులను, ఆప్తుల సహాయంతో తొలగించుకొంటారు. పూజలలో చేరతనం రానిదు పడు. వారం రెండవ సగంలో ధనాదాయం (ప్రోత్సాహకరంగా ఉంటుంది. కొత్త వృత్తులు ప్రారంభిస్తారు. భారదేశ ప్రయాణాలు చెరువేకే అవకాశం ఉంది. ఇష్టు, బాకులు సంపాదించుకొంటారు. 6, 7 తేదీలలో ధోకాలకి, బట్టలకు చెడు జరుగు. కొత్త కలలలో విజయం.

కన్య: (ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఈ వారం మీరు చాలా జాగ్రత్తగా మెలగాలి. ఈ వారం డబ్బు ఇబ్బందులు కొన్నవి. ఖర్చులు మీ అంచనాలను మించుతవి. అయినా మీరు తృప్తిపడలేరు. అవసరమయిన సందర్భాలలో సరియయిన సలహాలిచ్చే బాధుంటారు. ఆరోగ్యం బాగుండదు. ఇష్టంలేని మాటలు మాట్లాడవలసి వస్తుంది. పెద్ద బాధ్యతలు మీద పెట్టుకొనవద్దు. 5, 6 తేదీలలో గాయాలు, తగాదాలు.

తుల: (చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

చాలా నిరుత్సాహకరమైన వారమిది. డబ్బు వుండదు. ఖర్చులు పెరుగుతాయి. ఆరోగ్యం బాగుండదు. కుటుంబంలో శుభకార్యాల సంప్రతింపులలో ప్రవేశించవలసి వస్తుంది. అవి సవ్యంగా సాగవు. వృత్తి మందకొడిగా వుంటుంది. శ్రమ మాత్రం సంపాదించుకొంటారు. అందువల్ల మీకు ఉపయోగం వుండదు. 3, 4 తేదీలలో ధనాదాయం; పెద్ద ఖర్చులు.

వృశ్చికం: (విశాఖ 4 పా.,అనూరాధ, జ్యేష్ఠ)

కాలం కలిసిరావడంవల్ల చాలా కాలం నుంచి వుంటున్న బాధలు—అన్నీ ఈతి బాధలు—పాటంతట అవే తొలగుతవి. మనస్సుకు ఉత్సాహం వస్తుంది. మీలో కలిసి వ్యాపారాలు చేసినవారు బాగా లాభం సంపాదిస్తారు. కోర్టు వ్యవహారాలవల్ల లాభం పొందుతారు. ఇష్టవాహనాలు సంపాదించుకొంటారు. 3, 4 తేదీలలో అత్మీయుల అనారోగ్యం; విద్యలో విజయాలు.

ధనుస్సు: (మూల, పూర్వాషాఢపా.)

మీకు ధనాదాయం బాగుంటుంది కాని, అందువల్ల మీరు సుఖపడలేరు. మీకు విశ్రాంతి ఉండదు. నిర్వర్తించవలసిన పనులు లెక్కువ. కొందరు స్వజనం మీలో కలహిస్తారు. దీనికితోడు, స్వజనులలో ముఖ్యులైన ఒకరికి అనారోగ్యంచేస్తుంది. కొపంతో, కత్తితో శత్రువులను జయించారని అనుకోవడంకన్న, సౌమ్యంగా సరుకొనిపోవడం మంచిది. 7, 8 తేదీలలో బంధువుల రాకడ; గాయాలు; ధనదాయం.

మకరం: (ఉత్తరాషాఢ 2, 3, 4పా శ్రవణం 1, 2 పా.)

ఈ వారం కొంత ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరమయిన డబ్బు, వస్తువులు శ్రమలేకుండా సమకూర్చుకొంటారు. ఉద్యోగంలో, ముందుకన్న స్థితిమంతులవుతారు. వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతవి. కపట మిత్రులు కొందరు దగ్గరచేరే అవకాశం ఉంది. జాగ్రత్తగా ఉండండి. 3, 4 తేదీలలో అనారోగ్య భయం; ప్రయాణం తలిత్రిప్పట.

కుంభం: (ధనిష్ఠ 3, 4పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.)

మాట సౌమ్యతతో, లోకంలో రాణిస్తారు. ఉద్యోగం, వ్యాపారాలలో తృప్తి అయిన మంచి మార్పు వస్తుంది. ఆరోగ్యం శ్రద్ధతో కాపాడుకొనాలి. బుద్ధి బాలనీతంగా పనిచేస్తుంది. మంచి పనులలో బుద్ధిని ప్రవేశపెడితే, లాభం పొందుతారు. విద్యా పరిశ్రమ తృప్తిగా సాగుతుంది. ఉన్నతి స్థితిలోనివారి ప్రశంసలు పొందుతారు. 5, 6 తేదీలలో చాలా మంచి రోజులు.

మీనం: (పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.)

ముఖ్యమయిన పనులు విషయాలలో, పట్టుదల పెరిగి, కొంత సామరస్యంతో నడవడం అవసరం. మీరు తక్కువ ఇబ్బంది ఉంటుంది. కాని మీ మాటలు అపార్థాలుగా వచ్చేవారు కనబడుతు. పనులు వాయిదాలు అవుతుంటాయి. విద్యా ప్రయత్నాలు నిరాశాజనంగా సాగుతవి. ఖర్చులు. ఆస్తి సంపాదిస్తారు. 2, 3, 4 తేదీలలో విరోధాలు. గాయాలు, ధనహాని.

—పాతూరి సుబ్బారాయశాస్త్రి

"దేవుళ్ళలాంటి మనిషి"లో కృష్ణ, మంజుల

చిత్రజ్యోతి

'కోయపిల్ల'లో టార్జాన్ పాత్రకు బొ. బాయి నటుడు

సి.ఎస్. రావు పర్యవేక్షణలో తయారవుతున్న శ్రీ వెంకట లక్ష్మీనరసింహా ప్రొడక్షన్స్‌వారి "కోయపిల్ల" ఏ. వి. ఎం. స్టూడియోలో "పి" ఏరియాలో తొలిపాట రికార్డింగ్ జరిగింది.

"నదేను లోకాల ఏలేటి మాయమ్మ
దండాలు, దండాలు ఓ రుమ్మ
ఏ పొద్దు చెప్పుగానీ వుండాలమ్మ"

అన్న కొసరాజు పాటను వాలాజి పాడుచుండగా రావు సంగీత సారత్యంలో దానికి బృందగానం చేశారు.

శ్రీ కమలాకర కామేశ్వరరావు, శ్రీ సి. ఎస్. రావు, కీర్తిశేషులు శ్రీ జంపన, అడుసుమిల్లి రావు, సి. పుల్లయ్యగార్ల వద్ద సహాయకుడుగా పనిచేసిన గురుదేవ్ ఈ పర్ణ చిత్రానికి దర్శకత్వం నెరపుతున్నారు.

ఈ చిత్రంలో విజయలలిత, గిరిబాబు, రాజబాబు, త్యాగరాజు, సుజాత, రమాప్రభలిని, రమేశ్, సుచిత్ర, లక్ష్మి, నరేశ్, చిట్టిబాబు మొదలగువారుగాక దూదిబాబు అనే బొంగరాల నటుని టార్జాన్ పాత్రధారిగా తెలుగు తెరకు పరిచయం చేస్తున్నారు.

మాటలు: విజయరత్నం. పాటలు: సి.నారాయణరెడ్డి, కొసరాజు, ఆరుద్ర, విజయరత్నం. ఫొటోగ్రఫీ: దేవరాజ్. నిర్మాత: డి. ఉమామహేశ్వరరావు, దర్శకత్వం: గురుదేవ్.

"మనుషులంతా ఒక్కటే"లో సత్యనారాయణ

దేవుడున్నాడు జాగ్రత్త!

మంచిస్క్రిప్టుతోనే నడపబడే వర్ణ చిత్రం "దేవుడున్నాడు జాగ్రత్త" పూర్తి కావడానికి సిద్ధమవుతున్న చిత్రం.

ఈ వర్ణచిత్రంలో రంగనాథ్, సుచిత్ర, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, నాగేష్, గిరిబాబు, రాజబాబు, భీమరాజు, కె. కె. శర్మ, సత్యబాబు, రేమిక, జయమాలిని మొదలగువారు ముఖ్య పాత్రధారులు. ముఖ్యమైన లక్షణాలలో పనస్త్రీగాల మధ్య అతనేదుగా చిత్రీకరించిన చిత్రం "దేవుడున్నాడు జాగ్రత్త".

ఈ చిత్రానికి మాటలు, పాటలు—ఆరుద్ర, సంగీతం—రమేష్‌నాయుడు, కెమెరా—ఎస్. ఎస్. లాల్, నిర్మాత—ఎం. కె. రాధ, దర్శకత్వం—కె.ఎస్.ఆర్.దాస్.

"గుణవంతుడు"లో శోభన్‌బాబు, జయమాలిని

నవ్వుల చిత్రం "ప్రేమాయణం"

"బలిపీఠం" వర్ణ

సిక్సు హాస్పటల్
మరబ్బాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!
డా॥ A. పూర్ణచంద్రరావు
(M.B.B.S.) N.D.F.N.S.F.(CEYLON) R.A.M.P.
మచిలీపట్నం మెడికల్ కాలేజి, విజయవాడ (A.P.)
సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు

వర్గీకృత ప్రకటనలు

EDUCATIONAL

అల్లోపతి: ఎ.ఎమ్.ఎస్. డిప్లొమా & ప్రాక్టికల్ ట్రెయినింగ్ 5-12-75 టు 22-12-75 ప్రాస్పెక్టస్ కుకు రు. 2-00 ఎం. ఓ.
Gandhi Medical Institute (Govt. Regd.) Kalammagudi St, Tirupati.

కరెంటు కవ్వం

గ్రామ లేకుండా వెన్న తీయుటకు నిముషములో వెన్న తయారు—నెలకు 3 పైసలు కరెంటు ఖర్చు—ధర: 250 రూపాయలు మాత్రం.
తయారు చేయువారు:
సోనో విజన్
పిటూరు రోడ్డు, విజయవాడ-2.

సినిమా హాలు అమ్మకం

సింపెక్సు, E 7 డబుల్ ప్రొజెక్టర్స్ ఇంజను, జనరేటరు, బుర్జీలు, సెంటిలు కాగా పేటు క్రమములో నిర్మించి ప్రమాణం నడుస్తూయున్న నవయుగ టూరింగ్ టాకీసు అమ్మబడును. కావలసినవారు వచ్చి చూచుకొనవచ్చును.
ఇట్లు,
మొహమ్మద్ షాజహాన్ ఏలి సుబ్బారావు
వింధారు, భద్రాచలం బారాజా.
ఖమ్మం జిల్లా

ప్రకటన

A. P. Public Service Commission Exams All Previous years Question Papers of our and other states also on all Subjects for Group-1 services Above 500 Pages Rs. 21/- (Postage Rs 3/- extra) Limited Copies. Order immediately. వందాయత్ పబ్లికేషన్స్, (ఇండియా ఇండియా ప్రెస్) చెట్టాబజార్, హైదరాబాద్-2. ఫోన్: 52870.

పెండరు నోటీసు

శ్రీ పెదపాడు పంచాయతీ సమితి కార్యాలయము
Re. No E 1/1168/1975
తేదీ: 28-10-1975

పెదపాడు పంచాయతీ సమితి పరిధిలో [illegible] పంచాయతీలకు ఈ క్రింద సుపహారం [illegible] సొమ్ములు మరియు ఇతర [illegible] వస్తువులు సప్లయిచేయు [illegible] పెండర్లు కోరబడు [illegible]. పిడ్డ పెండర్లు మరిపెద పంచాయతీ సమితి ఆఫీసు డెవలప్‌మెంటు అధికారిగారికి ఈ ప్రకటన వేసిన 15 రోజులలోగా అందవలయును. మరియు పెండర్లు అదే రోజు సాయంత్రము 4-00 గంటలకు ఆఫీసులో బహిరంగముగా డెవలప్‌మెంటు అధికారిగారిచే తెరవబడును. తరువాత వచ్చిన పెండర్లు అంగీకరించబడవు. పెండరుదారు రు. 250-00లు చొప్పున సమితి నిధికి జమ కట్టవలయును.
1. సైన్సు సామాను. 2. పటములు. 3. సాంఘికశాస్త్ర పటములు. 4. హార్డ్ మెటీరియల్ ఇన్స్ట్రుమెంట్సు.
వివరములు సమితి ఆఫీసులో ఆఫీసు పనివేళలు పేలయందు తెలుసుకొనగలరు.
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, మరిపెడ.

పెండరు నోటీసు

కోరిపాడు పంచాయతీ సమితి
ఆర్. సి. నెం. 1960/74E1 ది. 25-10-75
కోరిపాడు పంచాయతీ సమితి యాజమాన్యమునగల పాఠశాలలకు, పర్నీచరు, (చేతి కర్ర కుర్చీలు, బెంచీకర్ర బల్లలు, పెట్టెలు) సరఫరా చేయుటకు తీసువేసిన పెండర్లు ది. 25-11-75 సాయంత్రము 3-00 గంటల లోపల కోర బడుచున్నవి. పెండర్లు అదేరోజున సాయంత్రము 4-00 గంటలకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు లేక వారిచే అధికారము పొందినవారిచేత బహిరంగముగా తెరువబడును.
పెండరు షరతులు. ఫారములు. ది. 25-11-75 తేదీ వరకు ఆఫీసునందు పొందవచ్చును. సదరు పెండరు ఫారములకు పంచాయతీ సమితి, కోరిపాడు నిధులకు రు. 10-30 లు జమకట్టి పొందవచ్చును. మరియు డిపాజిట్ రు. 250/- చెల్లించవలయును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.
పై పద్దెనిమిది ది. 25-12-75 నాటికి లోపుగా పంచాయతీ సమితి ఆఫీసులో తెలియచేయవలసియుండును. ఏ పెండరును నైనను అంగీకరించుటగాని, నిరాకరించుటగాని సర్వాధికారములు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు కలిగి యున్నారు.
(సం) టి. భాస్కరరావు,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
కోరిపాడు.

నవభారత నిర్మాణానికి సర్దార్ పటేల్ సేవలు

జయంత్యుత్సవాల సందర్భంగా జాతి జోహార్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 31— నవభారత నిర్మాతలలో ఒకరైన సర్దార్ వల్లభాయి పటేల్ శతజయంతి సందర్భంగా దేశం యావత్తూ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించింది.

పటేల్ జన్మస్థలమైన నడియాడ్‌లో ఆయన స్మారక తపాలా బిళ్ళ విడుదల, కంఠేజోలో ఆయన పుస్తకాలు, ఫొటోల ప్రదర్శన, గాంధీనగర్‌లో పటేల్ పేరులో వ్యవసాయ మ్యూజియం ఏర్పాటులో, ఏడాదిగా జరుగుతున్న జయంత్యుత్సవాలు ముగిశాయి.

శ్రీ పటేల్ సహచరులు పలువురికి సన్మానాలు కూడా జరిగాయి.

దేశ మంతటా వివిధచోట్ల జరిగిన సభలలో పలువురు వక్తలు, స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశ సమగ్రతకు పటేల్ నిర్వహించిన పాత్రను శ్లాఘించారు.

బలమైన, సమగ్రమైన దేశ నిర్మాణానికి క్రమశిక్షణలో అంకితం కావడమే శ్రీ పటేల్‌ను గౌరవించడమని ఢిల్లీలో జరిగిన సభలో శ్రీమతి గాంధీ ఉద్ఘాటించారు.

గ్రామాభివృద్ధి కార్యక్రమంలో దాంకియాంలో నిమిత్తం లేకుండా సహకరించవలసిందిగా శ్రీమతి గాంధీ, దేశంలోని బాలియా వాసులకు విజ్ఞప్తి చేశారు.

పటేల్ జయంత్యుత్సవాల ముగింపు సమావేశంలో ఆమె ప్రసంగించారు.

రాబోయే ఆమె శ్రీ పటేల్ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో సర్వశ్రీ జగజీవన్‌రామ్, ఎస్.డి. శర్మ, ఉమాశంకర్‌దీక్షిత్, వి.వి. గిరి, ప్రకాశ్ వీర్‌శాస్త్రి పాల్గొన్నారు.

దేశసమైక్యతకు పటేల్ కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 31— దేశ స్వాతంత్ర్యానికి ఫాసిస్ట్ శక్తుల నుంచి వున్న ప్రమాదం దృష్ట్యా యావత్తరం అప్రమత్తతతో వ్యవహరించాలని కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ చంద్రశేఖర్ యాదవ్ నేటి రాత్రి ఇక్కడి హెచ్చరించారు.

సర్దార్ పటేల్ శత జయంత్యుత్సవాల సంఘం ఆధ్వర్యాన నేడిక్కడ రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ పి. జనారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ యాదవ్ ప్రసంగిస్తూ, సర్దార్ పటేల్ అందరికి ఆదర్శంగా వుండాలని, సర్దార్ జీవితం నేటి భారతీయులను ఉత్తేజితులను చేయాలని అన్నారు.

శతజయంతిసందర్భంగా తపాలా శాఖ ముద్రించిన సర్దార్ పటేల్ తపాలా బిళ్ళలను శ్రీ యాదవ్ విడుదల చేశారు.

మాడీ శాసన సభ్యుడు శ్రీ కె.సీతయ్య స్వాగతం చెప్పారు.

సంస్థలు సర్వశ్రీ టి. అంజయ్య, పి. జనారెడ్డి, చొక్కారావు, ఎం. వి. కృష్ణారావు వందిత్ నరేంద్రజీ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

పంచాయతీరాజ్ విధానమే శరణ్యం

(1 వ పేజీ తరువాయి)

కర్తలు తమ విధులు సమర్థంగా నిర్వహించేందుకు తగినన్ని అధికారాలు లేవని ఆరోపించడంవల్ల ప్రయోజనం లేదని శ్రీ వెంగళరావు అన్నారు.

ఎవరో వారికి అధికారాలు ఇవ్వరని, వారు మంచి పనులు చేసి, ప్రజలలో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా తాము అధికారాలు పొందాలని ఆయన అన్నారు.

కనుక పంచాయతీరాజ్ వ్యవస్థ పాత వైభవాన్ని పునరుద్ధరించి, దానికి స్వార్థపరశక్తుల దాడను లొంగిగింపవలసిన అవసరం వుందని, దాని విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయడానికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఉద్దేశ్యంతోనే పంచాయతీరాజ్ సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు ప్రవేశపెట్టే ప్రతిపాదన వున్నట్లు ఆయన చెప్పారు.

ఆశయాలు, నేతృత్వం వుండి, ప్రధాని 20 అంశాల ఆర్థిక పథకాన్ని సమర్థంగా అమలుపరచగల వ్యక్తులు పంచాయతీరాజ్ సంస్థలలోనికి రావాలని తాను కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ప్రధాని ఆర్థికపథకం మాత్రమే దేశ స్వరూపాన్ని మార్చగలదన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీరాజ్ రజతోత్సవాలు ఆత్మపరిశీలన చేసుకోడానికి, పంచాయతీరాజ్ సంస్థల నిర్వహణలో లోటుపాట్లు సరిదిద్దుకొనడానికి అవకాశం కల్పించాలన్నారు.

పంచాయతీరాజ్ సంస్థలలో అనవసరమైన సిబ్బంది వున్న విషయం ఆయన అంగీకరిస్తూ అటువంటి సిబ్బందిని ఇతర శాఖలకు బదిలీచేయాలని వారిని రిక్రూట్ చేయవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రి అన్నారు. దీనికోసం సిబ్బంది నియామకం పద్ధతిని సమీక్షించవలసిన అవసరం వుందన్నారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి భవనం కోసం తగిన స్థలం, నిధులు కేటాయించాలన్న శ్రీ యతిరాజారావు అభ్యర్థనను పరిశీలించగలనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మణ దాస్ తమ అధ్యక్షోపన్యాసంలో, పంచాయతీరాజ్ వ్యవస్థ, రాష్ట్రంలో పటిష్టం కావడానికి శ్రీ వెంగళరావు చేసిన సేవలను ప్రస్తుతించారు.

ఈ వ్యవస్థ దేశంలో విప్లవాత్మకమైన పురోభివృద్ధిని తీసుకువచ్చిందని శ్రీ దాస్ అన్నారు.

రాష్ట్రం మొత్తం మీద 16 వేల గ్రామ పంచాయతీలలో ఈ రజతోత్సవాలు జరుగుతున్నాయని బలహీనవర్గాలు, పేదలకు లక్ష విశేష స్థలాలు ఇచ్చే ప్రతిపాదన వుందని ఆయన తెలిపారు.

(మిగతా 7వ కాలంలో)

హైదరాబాద్‌లో "ఇరవయవ శతాబ్దంలో తెలుగు సాహిత్యం—రచయిత్రుల బోధనం" అన్న విషయంపై జరిగిన గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తున్న కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రిణి డాక్టర్ సరోజిని మహిషి. సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ గోపాలరెడ్డినికూడా ఫొటోలో చూడవచ్చు

ప్రాంతీయ విభేదాలు విస్మరించి రాష్ట్రాభివృద్ధికి సమైక్య కృషి

రాయలసీమ రాజకీయ సదస్సులో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబరు 31— రాష్ట్ర ప్రజలంతా ప్రాంతీయ విభేదాలు విస్మరించి రాష్ట్రాభివృద్ధికి సమైక్యంగా కృషి చేయగలరని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ ఉద్ఘాటించారు.

కర్నూలుజిల్లా కాంగ్రెస్ అధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హాలులో జరిగిన రాయలసీమ రాజకీయ సదస్సుకు ఆయన ప్రారంభోత్సవంచేస్తూ, ప్రాంతీయ విభేదాల పరిణామం రాష్ట్రం రెండు ఉద్యమాలను ఎదుర్కొన్నందున అభివృద్ధి కుంటుపడిందన్నారు.

రాష్ట్రంలో ఏ ప్రాంతం పెనుకబడినా నిష్పాక్షికంగా అభివృద్ధిచేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో రెండు, మూడేళ్ళలో ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమం పూర్తిగా అమలు పరచగలమని ఆయన చెప్పారు. గోదావరి నదీజలాల వివాదం గురించి ఆయన ప్రస్తావిస్తూ 90 శాతం నీరు సద్వినియోగంగా సముద్రంలో కలిసిపోతున్నప్పుడు పదిశాతం నీరు ఉపయోగించుకోవడంలో ఎందుకు తగాదా పడాలని ఆయన ప్రశ్నించారు.

తానే స్వయంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా ముఖ్యమంత్రులను కలుసుకుని, ట్రిబ్యునల్‌ను పోకుండా విభేదాలు పరిష్కరించు కోవాలన్నానని శ్రీ వెంగళరావు తెలిపారు.

ఈ సమస్యపై సవంబరు ఏడవ తేదీన తాను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రితో సమావేశం జరుపనున్నట్లు ఆయన చెప్పారు.

కృష్ణా జలాలకు సంబంధించి, అవార్డు వచ్చినతర్వాత రాయలసీమకు న్యాయంగా రావలసిన నీరు సరఫరా చేయగలమన్నారు.

శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును 3, 4 ఏళ్ళలో పూర్తిచేయగలమని ముఖ్యమంత్రి హామీ ఇస్తూ, అక్కడ 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఏడాది ఈ ప్రాజెక్టుకు 20 కోట్లు కేటాయించగలమని చెప్పారు.

రాష్ట్రంలో వరదలవల్ల దెబ్బతిన్న పంటల పరిస్థితి గురించి జిల్లా కలెక్టర్లనుంచి వివేదికలు కోరామని. వాణిజ్య పంటలకు రెమిషన్ ఇవ్వగలమని ఆయన చెప్పారు.

వరదవల్ల దెబ్బతిన్న రోడ్ల ఘరమ్మతులకు రెండు కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు.

బరైటిస్ గనుల జాతీయం

కడప జిల్లాలో విస్తారంగా లభించే బరైటిస్ గనుల జాతీయం చేయడం జరుగుతుందనిముఖ్యమంత్రిచెప్పారు.

లెజిస్లేటర్లు, కాంగ్రెసు వాదులు మద్యపానానికి దూరంగా వుండాలని శ్రీ వెంగళరావు విజ్ఞప్తి చేశారు.

దశలవారీగా మద్యనిషేధం

రాష్ట్రంలో మద్య నిషేధం దశలవారీగా అమలు పరచడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఉన్నతాధికారులలో మద్యపానం "ఫ్యాషన్"గా వుందని ఆయన విమర్శించారు.

ఎక్సైజు ఆదాయం 62 కోట్ల నుంచి 82 కోట్లకు పెరిగినప్పటికీ మద్యపానం వల్ల పెక్కు కుటుంబాలు నాశన మవుతున్నయన్నారు.

సదస్సుకు వి. సి. సి. ప్రెసిడెంట్ శ్రీ వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.

కర్నూలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ రజ్జాక్ స్వాగతం చెప్పారు.

శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ప్రతినిధులను పరిచయం చేశారు.

సదస్సుకు 300 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమానికి మద్దతు ప్రకటిస్తూ సదస్సు తీర్మానం ఆమోదించింది.

ఆసుపత్రిలో సూపర్‌బజార్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, అక్టోబరు 31 ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి సలహా సంఘం నిన్న కలెక్టరు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి అధ్యక్షతన సమావేశమై, ఆసుపత్రిలో రోగులు చెంత వచ్చే వారి సౌకర్యార్థం సత్రం, వంటశాల నిర్మించాలని నిర్ణయించింది.

అలాగే ఆసుపత్రి ఆవరణలో చిన్న సూపర్‌బజార్ నెలకొల్పాలని కూడా సమావేశం నిర్ణయించింది.

అడ్మినిస్ట్రేటివియన్. ఎన్ఎస్ఎస్ హాస్టలు ఫీజు చేయక పోవడం ఎట్ల సమావేశంలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

భారత జట్టుకు కెప్టెన్‌గా శ్రీ బేడీ

నాగపూర్, అక్టోబరు 31— శ్రీలంక జట్టుకు, దినన్ ధరత మధ్య జరిగే మొదటి రెండు టెస్టు పోటీలలో భారత జట్టుకు కెప్టెన్‌గా బిషన్‌సింగ్ బేడి నియమించబడ్డారు.

క్రికెట్ కంట్రోల్ బోర్డు గౌరవకార్యదర్శి శ్రీ గులాం అహమద్ ఈ నియామకాన్ని ప్రకటించారు.

34 గ్రామాల విద్యుదీకరణకు 'హర్యానా పద్ధతి' పథకం

—వరంగల్లు జిల్లాలో అమలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, నవంబరు 1— జిల్లాలోని 34 గ్రామాలకు "హర్యానా పద్ధతి" పథకం ద్వారా 11 వేల వోల్టుల హెచ్. టి. లైన్, ట్రాన్స్‌ఫార్మర్‌ను నిలవడానికి రెండుపోల్‌లను వేసే పద్ధతిద్వారా కొనసాగిస్తున్నామని. గ్రామంలోకి ఎల్. టి. లైన్‌ను తీసుకు వెళ్ళడం, ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం వంటి కార్యక్రమాలను ఇతర పథకాలకింద నిర్వహిస్తున్నామని. ఈ పథకం వచ్చే డిసెంబరు ఆఖరులోగా పూర్తిచేసి 34 గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తామని వరంగల్లు సర్కిల్ ఆపరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎం. సత్యనారాయణ చెప్పడంచారు.

గ్రామీణ ప్రాంతాలలో విద్యుదీకరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి అదు సూత్రాల పథకంకింద కేంద్రప్రభుత్వం ప్రత్యేక సహాయాన్ని అందచేస్తున్నదని ఆయన వివరించారు.

వరంగల్లు జిల్లాలో సూర్యాపేట్లోని గ్రామీణ విద్యుదీకరణ సంస్థ ఆర్థిక సహాయంతో మూడుపథకాలను నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు.

ఇవికాక మరి అయిదు పథకాలు గ్రామీణ విద్యుదీకరణ సంస్థ పరిశీలనలో వున్నాయని ఇంజనీరు చెప్పడంచారు.

ఈ సంవత్సరాంతంలో వరంగల్లు జిల్లాలో 52.2 శాతం విద్యుదీకరణ జరిగినది. ప్రస్తుతం ఏని జరుగుతున్న పథకాలు పూర్తి అయినప్పుడు 55 శాతం జరిగినట్టు భావించవచ్చు.

బావులక్రింద మిగులు నీటిలో ఎలక్ట్రిక్ పంపు పెట్టి ద్వారా డుక్తి కోసం ఏదో ఒక పంటను పండించడం ఈ జిల్లాలో పరిపాటి. అధికాహారోత్పత్తికి నీరు, విద్యుచ్ఛక్తి ప్రముఖ పాత్ర వహిస్తాయి.

బీడూట్‌లో పోరాటం కొనసాగింపు

మృతుల సంఖ్య వెయ్యికి పెరుగుదల

బీరూట్, నవంబరు 1— బీరూట్‌లో మరొక యుద్ధ విరమణ ఒప్పందం కుదిరినప్పటికి గత రాత్రి రెండు ప్రత్యర్థి వర్గాలమధ్య పోరాటం కొనసాగింది.

కొత్త యుద్ధ విరమణ ఒప్పందం గత రాత్రి 8-30 గంటలకు అమలుజరగవలసి వుంది కాని, ఆ తర్వాత కూడా రాకెట్లు, మరతుపాకుల ప్రేలాట్లు వినవచ్చాయి.

విన్న కనీసం 32 మృతదేహాలు దొరికాయి. దీనితో గత రెండునెలలకాలంలో మరణించినవారి సంఖ్య వెయ్యికి పెరిగినది.

ఇది ఇలావుండగా యుద్ధ విరమణ ఉల్లంఘనలకు అంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి కామిలీ చామోన్‌కు చెందిన నేషనల్ లిబరల్ పార్టీదే బాధ్యత అని ప్రధాని సలీమ్ కాదామ్ ఆరోపించారు.

జనరల్ ఫ్రాంకో ఆరోగ్య పరిస్థితి

మాడ్రిడ్, అక్టోబరు 31— స్పెయిన్ నియంత జనరల్ ఫ్రాన్సిస్కో ఫ్రాంకో చిన్న ప్రేగులు పంపించిన వ్యాధితో బాధపడుతున్నట్లు ఆయనను పరిశీలిస్తున్న వైద్యులు నేటి రాత్రి ప్రకటించారు.

బలహీనవర్గాల బాధలపట్ల పార్లమెంటుల అవగాహన

ప్రజాస్వామ్యంలో ప్రజల విశ్వాసం పరిరక్షణకు అవసరమని శ్రీ కె. రఘురామయ్య వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 1—పార్లమెంటరీ వ్యవస్థలో ప్రజల విశ్వాసాన్ని కాపాడడానికి, సమాజంలోని అత్యంత దీనమైన వర్గాల బాధలను పార్లమెంట్లు తప్పనిసరిగా గ్రహించి వర్తించడానికి ఆధునిక మని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడిక్కడ అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య మౌలిక లక్షణాలకు భంగం కలిగిందకుండా, తమ పరిస్థితులను, అవసరాలకు తగినట్టుగా తమ పరిపాలన వ్యవస్థను ప్రతిదేశం రూపొందించుకోవాలని శ్రీ రఘురామయ్య అన్నారు.

ప్రజలకోరకై ప్రజల ప్రభుత్వాన్ని నిర్వహించడమనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్య ముఖ్యలక్షణం అని. అది చెప్పుచెప్పుటంత అస్పష్టంగా కాలం. ప్రత్యేకించి ఏదో ఒక తరహా పద్ధతులను పట్టుకు వ్రాసుకొనవసరం లేదని ఆయన అన్నారు.

ప్రతిపక్షాల పాత్ర కేవలం వ్యతిరేకించడమే కాదని బ్రిటిష్ ప్రతినిధి వ్యక్తం చేసిన అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు.

ప్రభుత్వాలు ప్రజలకు, పార్లమెంటుకు జవాబుదారీగా వుండవలసి వుంటుందన్న దానికి సంశయం లేదనీ, అయితే, మెజారిటీ నిర్ణయాలను, "టైరాని ఆఫ్ మెజారిటీ" పరిపాలనగా త్రోసిపుచ్చరాదని ఆయన అన్నారు. ఆ మెజారిటీయే, దేశంలోని ప్రజలలో మెజారిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నదని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు రాజ్యాంగేతరమైన పద్ధతులను పాల్పడరాదనీ, వారలా చేయడం పార్లమెంటరీ వ్యవస్థకు తీవ్ర ప్రమాదం కల్పించడమేకాక, పార్లమెంటు గౌరవానికే భంగకరం కాగలదని ఆయన వివరించారు.

అనుభవజ్ఞ పార్లమెంటేరియన్‌గా మాట్లాడుతూ "హాయింట్ ఆఫ్ అర్థర్లకు" వెళ్ళించే సమయం, చర్చించే విషయాలపై ఏకాత్రం సంబంధం లేనట్టిదని ఆయన అన్నారు.

భారతదేశంవంటి వర్తమాన దేశాలలో పార్లమెంటు సంవత్సరంలో దాదాపుగా 9 నెలలు సమావేశమౌతుంటాయని, తత్ఫలితంగా మంత్రి పదవులలోనివారు పరిపాలనాధ్యక్షులు నిర్వహించడానికి తీరిక దొరకదని ఆయన అన్నారు.

తత్ఫలితంగా, ప్రసందిన పరిపాలన వ్యవహారాలు అధికార యంత్రాంగానికి చేరుకోవలసివస్తున్నదని అందుచేత రెజిస్టెటివ్ ఎనుం కంటె పనిచేయాలి సమయాన్ని తగ్గించాలని ఆయన సూచించారు.

13 మంది సభ్యులలో కూడిన భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ రఘురామయ్య, పార్లమెంటు అధికారానికి, గౌరవానికి పర్యవసాన మవ్వకుండా ఆధునికంగా పర్యవసాగించాలని పై విధంగా అన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య మౌలిక లక్షణాలకు భంగం కలిగిందకుండా, తమ పరిస్థితులను, అవసరాలకు తగినట్టుగా తమ పరిపాలన వ్యవస్థను ప్రతిదేశం రూపొందించుకోవాలని శ్రీ రఘురామయ్య అన్నారు.

ప్రజలకోరకై ప్రజల ప్రభుత్వాన్ని నిర్వహించడమనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్య ముఖ్యలక్షణం అని. అది చెప్పుచెప్పుటంత అస్పష్టంగా కాలం. ప్రత్యేకించి ఏదో ఒక తరహా పద్ధతులను పట్టుకు వ్రాసుకొనవసరం లేదని ఆయన అన్నారు.

ప్రతిపక్షాల పాత్ర కేవలం వ్యతిరేకించడమే కాదని బ్రిటిష్ ప్రతినిధి వ్యక్తం చేసిన అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు.

ప్రభుత్వాలు ప్రజలకు, పార్లమెంటుకు జవాబుదారీగా వుండవలసి వుంటుందన్న దానికి సంశయం లేదనీ, అయితే, మెజారిటీ నిర్ణయాలను, "టైరాని ఆఫ్ మెజారిటీ" పరిపాలనగా త్రోసిపుచ్చరాదని ఆయన అన్నారు. ఆ మెజారిటీయే, దేశంలోని ప్రజలలో మెజారిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నదని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు రాజ్యాంగేతరమైన పద్ధతులను పాల్పడరాదనీ, వారలా చేయడం పార్లమెంటరీ వ్యవస్థకు తీవ్ర ప్రమాదం కల్పించడమేకాక, పార్లమెంటు గౌరవానికే భంగకరం కాగలదని ఆయన వివరించారు.

అనుభవజ్ఞ పార్లమెంటేరియన్‌గా మాట్లాడుతూ "హాయింట్ ఆఫ్ అర్థర్లకు" వెళ్ళించే సమయం, చర్చించే విషయాలపై ఏకాత్రం సంబంధం లేనట్టిదని ఆయన అన్నారు.

భారతదేశంవంటి వర్తమాన దేశాలలో పార్లమెంటు సంవత్సరంలో దాదాపుగా 9 నెలలు సమావేశమౌతుంటాయని, తత్ఫలితంగా మంత్రి పదవులలోనివారు పరిపాలనాధ్యక్షులు నిర్వహించడానికి తీరిక దొరకదని ఆయన అన్నారు.

తత్ఫలితంగా, ప్రసందిన పరిపాలన వ్యవహారాలు అధికార యంత్రాంగానికి చేరుకోవలసివస్తున్నదని అందుచేత రెజిస్టెటివ్ ఎనుం కంటె పనిచేయాలి సమయాన్ని తగ్గించాలని ఆయన సూచించారు.

రాజధానిలో పేదలకు సబ్సిడీ రేట్లపై పాల సరఫరా

హైదరాబాద్, నవంబరు 1— మురికివాడలలో నివసించే పేదలకు సబ్సిడీ రేట్లపై పాలను సరఫరాచేసే పథకానికి గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

లీటరు రూపాయి రేటు చొప్పున, బుటుందానికి అర్హులైన పాలు రోజూ లభ్యంచేసే ఈ పథకం ప్రస్తుతం 20 వాడలలో ప్రవేశ పెట్టబడుతుంది.

ఈ సందర్భంగా మంత్రి శ్రీ వెంకట్రామారెడ్డి ప్రసంగిస్తూ ఈ సబ్సిడీ పాల సరఫరా పథకాన్ని క్రమంగా జంటనగరాలలో పేదలు నివసించే అన్ని వాడలకు విస్తరింపచేయడం జరుగుతుందని అన్నారు.

గత సంవత్సరం రాష్ట్రంలోనివాడకం దారులకు 608 లక్షల లీటర్ల పాలను, 1900 టన్నుల చెన్నను సరఫరాచేయడం జరిగిందని అన్నారు.

రైతుల నుంచి గత సంవత్సరం 684 లీటర్ల పాలను కొనుగోలు చేయడం జరిగిందని కూడా మంత్రి వెల్లడించారు.

ఈ సంవత్సరం రైతుల నుంచి 825 లక్షల లీటర్ల పాలను సేకరించి, వాడకం దారులకు 740 లక్షల లీటర్లను అందుబాటులోకి తీసుకువచ్చి, అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా నిర్ణయించడం జరిగిందని అయన అన్నారు.

ప్రపంచ బ్యాంకు, విదేశాల సహాయ సహకారాలతో తలపెట్టిన పాడి పరిశ్రమాభివృద్ధి పథకాలు పూర్తిగా అమలు జరిగినప్పుడు రోజూ రెట్టింపుకావడానికి నీరు బదులు పాలు లభ్యమవుతుందని చెప్పడం అతిశయోక్తి కాదని మంత్రి అన్నారు.

(3 వ కాలం తరువాయి)

రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి అధ్యక్షుడు శ్రీ యతిరాజారావు సదస్యులకు స్వాగతం చెబుతూ, 1964 నుంచి పంచాయతీ రాజ్ వ్యవస్థ ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు. దానిని పునరుద్ధరించవలసిన అవసరం వుందన్నారు. శ్రీ వెంగళరావు సేవలను ఆయన ప్రశంసించారు.

20 లక్షల వ్యయంతో రాష్ట్ర పంచాయతీరాజ్ మండల భవనం నిర్మించే ప్రతిపాదన వుందని, దానికి నిధులను పంచాయతీరాజ్ సంస్థల నుంచి సేకరించడం జరుగుతుందని శ్రీ రావు తెలిపారు. దానికోసం నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ పంచాయతీలుగా ఎన్నికైనవాటికి ముఖ్యమంత్రి అవార్డులు ప్రదానం చేశారు.

1973-74 సంవత్సరానికి జాతీయ స్థాయిలో, తూర్పు గోదావరి జిల్లాలోని నల్లూరు పంచాయతీకి ఉత్తమ అవార్డు లభించగా, రాష్ట్రస్థాయిలో కృష్ణాజిల్లాలోని రుద్రపాకకు అవార్డు లభించింది.

జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీ సర్పంచ్ అవార్డులను పంచాయతీరాజ్ మంత్రి ప్రవేశపెట్టారు.

పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ టి. నాగరత్నం ఉత్తమ గ్రామ పంచాయతీల కార్యకలాపాలనివేదికలను సమర్పించారు. నందీలను చదివారు.

పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. కె. సేథ్ వందన సమర్పణ చేశారు.

తర్వాత సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

ప్రతిపక్షాల విధ్వంసకర వైఖరివల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పు

—ఇండియా, తదితర కామన్‌వెల్త్ దేశాల ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 1— పార్లమెంటు అధికారానికి, ప్రతిష్టకు ప్రతిపక్షాల విధ్వంసకరపాత్రవల్ల వెలువల, లోపలకూడా ఏర్పడుతున్న ముప్పువల్ల ఇండియా, మరిషెస్సు కామన్‌వెల

కొవ్వూరు, పోలవరంలో నీట మునిగిన బసంగి

విస్సాకోడేరు సమితిలో మరింతగా నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొయ్యలగూడెం, నవంబరు 1— పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం, కొవ్వూరు తాలూకాలలో విపరీతంగా వర్షాలు కురవడం వలన బసంగి, బుడమేరు ఉప్పొంగి నీట మునిగిపోయినది.

మరి తెలిపిలేని వర్షాలవలన పశువులకు కూడా ఇబ్బంది కలుగుతున్నది.

పరిచేలకు తెగుళ్ళువచ్చి అపారనష్టం వాటిల్లినది.

రైతులు దరింపరాని బాధ పడుతున్నారు.

ప్రపంచ బ్యాంకు బృందానికి చెందిన సర్వశ్రీ నార్డెన్, కైరాన్, జెర్డ్, బోయిట్ మొన్న కొయ్యలగూడెం సమితికి చెందిన లక్ష్మీపురం నివభరిత కంపెనీలో బసూ చేశం జరిపారు.

పంటలను వారు పరిశీలించారు.

సమావేశంలో శ్రీయుతులు అల్లూరి సర్వారాయుడు, పోలాచేటి సూర్యచంద్రరావు, వి. రంగయ్యనాయుడు, శ్రీ రాజారావు శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు.

విస్సాకోడేరు సమితిలో నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, నవంబరు 1— పశ్చిమ గోదావరి జిల్లా పిన్నాకోడేరు సమితి అర్మపురులు శ్రీ యలకరాజు వెంకటరామరాజు ఈ కింది విధంగా తెలియజేశారు:

"విస్సాకోడేరు సమితిలో కురిసిన రెండు నెలలుగా ఎతెరపిలేకుండా పడుతున్న వర్షాలవల్ల వరి సస్యానికి తీవ్రమైన నష్టం వాటిల్లినది.

మునుగు ప్రాంతాలైన అనాకోడేరు, ఎల్. జి. పాలు, కొమరాడ, దిబ్బసుడు, యనమదుడు, తాడేరు, బేతపూడి గ్రామాలలోగల వరిపంట అంతా దాదాపు నీట మునిగివున్నది.

కుండపోతగా పడుతున్న వర్షంవల్ల సమితిలోని అన్ని గ్రామాలలోను అన్ని రకాల వరిపంటకు తీవ్రమైన నష్టం కలిగింది. సమితిలో సేద్యం చేసిన 50 వేల ఎకరాల విస్తీర్ణంలోని 40 వేల ఎకరాల పంట ఈ దెబ్బకు గురయినది.

సుమారు 15 వేల ఎకరాలలో దాదాపు 15 వేలకు పంట, బాగా చేతికి రాదు. మిగిలిన ప్రాంతాలలో దాదాపు 45 వేలకు మించి రైతుకూలీలు, పశువులు వర్షపు నీటిలో మునిగిపోయిన పరిస్థితి వల్ల, కోసిన వరి పంట నూర్చుళ్ళలో ప్రకృతి విజృంభించి కళ్ళాలలోనే అపార నష్టం కలగజేయడంవల్ల చేలలో పంట తీవ్ర నష్టానికి గురయి 'చేలో చెత్తింట చేరి' ఆపోయే స్థితికి దిగజారిపోవడం జరిగినది.

ఈ వర్షాల వల్ల ఆలస్యంగా నాటిన మెత్తం ఉత్పత్తిలో 20 వేల టన్నుల ధాన్యం చేతికి దక్కకుండా పోయినది. అంతే ఆలస్యంగా నాటిన మెత్తం ఉత్పత్తిలో నష్టం 40 శాతం వుండేది.

1969లో వచ్చిన తుపాను కంటె ఈ అధిక వర్షాలు ఎంతో హానికరమై అన్ని తరగతుల వారిని తీవ్రఆపాదనలోకి నెడుతోంది."

ఎం. ఎల్. సి. ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, నవంబరు 1— తమ మండలి సభ్యులు శ్రీ యర్రా నారాయణస్వామి ఇటీవల భీమవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు తాలూకాలలో పర్యటించి రైతుల పరిస్థితులను పరిశీలించి ఈ కింది విధంగా తెలియజేశారు:

"ఇటీవల రెండు నెలలుగా ఎతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలవల్ల పొలాలలోని పంట దాదాపు నష్టమైపోయినది.

కొల్లేటి లోప గ్రామాలయిన ఆకివీడు, శ్రీపాదపురం, గుమ్మలూరు, అప్పారావుపేట, కొళ్ళపర్రు, చినకాపవరం, పెద కాపవరం, కొవ్విడి, బాపాయిపాలెం, దానమిల్లి, అడవికొలను, నిండ్రకొలను మొదలయిన గ్రామాలలో, సముద్రతీర ప్రాంతాలయిన కల్వపూడి, పాతపాడు రేక మొదలయిన గ్రామాలలో కోతకు సిద్ధంగావున్న 90 ఆయకట్టులలోని 'పన్నూరి', 'ఆయి' వరి సస్యాలు పూర్తిగా నీటమునిగి వున్నాయి.

కొల్లేటి ప్రాంతాల వరదనీరు పూర్తిగా తగ్గడానికి ఇంకా వర్షాలు లేకపోతే రెండు వారాలు పడుతుంది.

వర్గీకృత ప్రకటన

బావి బెసు

మంచినీటి పరియోజనలకొరకు పనులలో టెక్నాలజీ గాడ్జెట్లుగా పనిచేయుటకు మంచి టైనిలు కావలెను. స్వయముగా సంప్రతించండి. డైరెక్టర్, ఇండస్ట్రియల్ టెక్నాలజీ అండ్ డిజైన్, C/o హోటల్ ద్వారకా, రూమ్ నెం: 13, హైదరాబాదు-4. (ఆదివారం 11-00 నుండి సాయంత్రము 5-00 గంటలు.)

శారదానదిలో బోటు ప్రమాదం

నల్గురి మృతి: పలువురి జాడ తెలియని స్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, నవంబరు 1— పలు మందికి నాలుగైదు రోజులుగా మెలిపాక వద్ద శారదా నదిలో గత బుధవారంనాడు ఒక పడవ మునిగిపోగా చెక్కుచెదరని జాడ తెలియడంలేదు.

ఆ పడవలో 20 నుంచి 30 మంది వరకు ప్రయాణం చేస్తున్నారని, నల్గురు చనిపోయినట్టు తెలిసిందని, అయితే నిన్నటికి రెండు మృతదేహాలు మాత్రమే దొరికాయని విశాఖపట్నం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు.

అయన ఇంకా ఈ క్రింది వివరాలు అందజేశారు:

మెలిపాకలో మహత్తరమైన ఉత్సవం జరిగింది. ఆ ఉత్సవానికి వెళ్ళిన యాత్రికులు తిరిగి రావడానికి శారదా నది దాటవలసివచ్చింది. అప్పటికే చీకటి పడడంతో ఏడెప పరంగు లారీని తీసుకొనిరావడానికి అంగీకరించలేదట. అయినా ప్రయాణీకులు పడవ ఎక్కి దాన్ని వదిలారు. అది నది మధ్యలోకి రాగానే నది పొంగడం ప్రారంభించింది.

ఆ నది ఉరవడికి పడవ బోల్లాకొట్టింది. ఆ పడవలో ఎంతమంది ప్రయాణీకులు వున్నారో, ఎంతమంది మరణించినదీ స్పష్టంగా తెలియరాలేదు. కొంతమంది ప్రయాణీకులు ఈదుకొని ఒడ్డుకు చేరినట్టు తెలుస్తున్నది.

అదుగుదు సబ్-ఇన్‌స్పెక్టర్లు తమ సిబ్బందితో సహా మృతదేహాల కొరకు గాలింపు కొనసాగిస్తున్నారు.

వ్యాధులకు ద్రోహదం చేస్తున్న ఎరువులు

కాకినాడ ప్రకృతిచికిత్సాలయం వార్షికోత్సవంలో శ్రీ మూర్తిరాజు హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, నవంబరు 1— శ్రీ బోడే అప్పారావు ప్రకృతి చికిత్సాలయం వార్షికోత్సవం ఇటీవల స్థానిక టౌన్‌హాల్ జి. ఆర్. వి. కె. లైబ్రరీ హాల్‌లో జరిగినది.

సభకు మాజీ మంత్రి శ్రీ సిహెచ్. వి. వి. మూర్తిరాజు అధ్యక్షత వహించగా, కృత్రిమ ఆహారం, ఎరువుల వాడకంవలన అనేక వ్యాధులు వస్తున్నాయని హెచ్చరించారు.

పర్యావరణ నాయకులు శ్రీ ప్రభాకర్‌జీ మాట్లాడుతూ, ప్రకృతి చికిత్స దేశ వ్యాప్తంగా ఇంటింటా ప్రవేశ పెట్టడానికి పెద్ద పెట్టున ఉద్యమం కొనసాగవలెనని సూచించారు.

శతవృద్ధులు శ్రీ సిహెచ్. భానుమూర్తి తొట్టి వైద్యంవిశిష్టతను వివరీకరించారు.

శ్రీ బి. వెంకటరావు, శ్రీ సత్తిరాజు తదితరులు మాట్లాడారు.

విశాఖలో ఉత్తమ పంచాయతీగా రేవిడికి అవార్డు

విశాఖపట్నం, నవంబరు 1— విశాఖ జిల్లాలో ఉత్తమ పంచాయతీ అవార్డు పీడుగినిపట్నం పంచాయతీసమితిలోని రేవిడి గ్రామ పంచాయతీకి, ద్వితీయ బహుమతి భోగాపురం సమితిలోని తొగ్గాడ గ్రామ పంచాయతీకి లభించినట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ జి. బాలకృష్ణమూర్తి తెలియజేశారు.

తాలూకా యువజన కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

పీలేరు తాలూకా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వీరన్న యనపడు దుర్గ మధుగుకొల్లాపు చేరిపున్నగ్రామాలను మొన్న పర్యటించి వచ్చి, యనపడు దుర, దిబ్బపుర, కామరాజ, అనాలోచేరు, దోపరి, గూడ్లపాడు తదితరగ్రామాలలోని భూములు యాపట జలమయమై వున్నాయని. ఇటీవల కురిసిన వర్షాలు పంటలు అన్నీ నీటిలో మునిగి, పస్సూరి మొదలయిన అధిక దిగుబడి రకాలు మొక్క పస్తున్నాయని తెలియజేశారు.

పెంటనే ప్రభుత్వాధికారులు స్వయంగా అయా ప్రాంతాలలో పర్యటించి తగు రక్షణ, సహాయక కార్యక్రమాలను నిర్వహించవలెనని అయన విజ్ఞప్తి చేశారు.

నేలపాలైపోయిన సిద్ధాన్నం

అనపర్తి, నవంబరు 1— తూర్పు గోదావరి జిల్లా అనపర్తి ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీవర్షాల వలన కోతకొసిన వరిపంట ఎందుకూ పనికిరాని స్థితిలో వున్నది. పంటకు సిద్ధంగా వున్న వరి మునిగిపోయి పంట దాదాపుగా దెబ్బతిన్నది.

చేపి ధాన్యం తగ్గింపువల్ల, ఎరువులు, పురుగు మందుల ధరలు తగ్గకపోవడం చేత రైతుకు వ్యవసాయం నష్టదాయకంగా తయారైనది.

లేవి ధాన్యం రేటుకూడ్పక పెంచవలెనని రాలూరి రైతుసంఘం కార్యదర్శి, అనపర్తి రైతుసంఘం అధ్యక్షులు శ్రీ పర్తి హనుమంతరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఖమ్మం మార్కెట్టు అభివృద్ధికి 5 లక్షలు

ప్రభుత్వం కేటాయించినట్టు మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, నవంబరు 1— ఖమ్మం మార్కెట్టు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కేంద్ర సహాయంప్రకారం అయిదు లక్షల రూపాయలను కేటాయించినట్లు రాష్ట్ర మార్కెటింగ్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ఇటీవల ఇక్కడ జరిగిన సభలో తెలిపారు.

జిల్లాలో ప్రతి మార్కెట్టు క్రమబద్ధం చేయడానికి ఒక మాస్టర్ ప్లాన్‌ను తయారుచేసి ప్రభుత్వానికి పంపవలసిందని అయన మార్కెట్ కమిటీని కోరారు. మార్కెట్ యార్డులో ఖాళీ తీసుకున్న వర్తకులు గిడ్డంగులు మరియాదాలు నిర్మించుకోవడానికి ఋణ సహాయం కొరకు వాణిజ్య బ్యాంకులలో సంప్రతించాలని వారికి అయన సూచించారు.

లాభిత మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. వీరయ్య మంత్రికి స్వాగతం చెప్పారు.

సభకు ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ హాజరయినారు. మార్కెటింగ్ వ్యవహారాల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ దసుంజయు మంత్రి శ్రీ మహేంద్రనాథ్ వెంటవున్నారు.

కర్నూలులో ముఖ్యమంత్రికి అపూర్వ స్వాగతం: వర్షంవల్ల ఊరేగింపుకు, సభకు అంతరాయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, నవంబరు 1— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, కేంద్రమంత్రి శ్రీ ఉండ్రాజవరపు, సి. సి. సి. అధ్యక్షులు శ్రీ వీరభద్రచేని వెంకటనారాయణ ప్రభృతులకు బ్రహ్మాండంగా స్వాగతం ఇవ్వడానికి వారం రోజులుగా చేసినఏర్పాట్లుమొన్న ఆకస్మికంగా బంధుబోతగా వర్షం పడడంతో ఊరేగింపుకు అంతరాయం కలిగింది.

చేలు కూడవుగల ఊరేగింపుమార్గమధ్యంలో పంచగా ఆకస్మికంగా వర్షం పడింది. ఈ ఊరేగింపులో అందంగా అలంకరించిన బండెలు, గుర్రాలు కూడా వున్నాయి. పురాతన హాళాలను చిత్రాలు అలంకరించిన 14 లారీలు కూడా ఊరేగింపులో వున్నాయి. ఇలా బండి వర్షాలం కప్పులు వర్షంలో తడుస్తున్నప్పటికీ ఎక్కడికి జరగకుండా అంటున్నారు. పట్టణంలో 24 ఆర్చీలు నెలకొల్పారు. పట్టణమంతా దీపాలతో అలంకరించారు. ఇలాంటి ఏర్పాట్లు కడచిన 30 సంవత్సరాలు ఎప్పుడూ జరగలేదని ప్రజలు చెప్పుకుంటున్నారు.

బహిరంగ సభను సుమారు 15 వేల హైస్కూలు ఆవరణలో ఏర్పాటు చేశారు. కాని వర్షం ఎక్కడం వల్ల బహిరంగసభ జరగలేదు. లక్షలాదిగా అయినలోటు నీరు నిరసించి.

చేలకు ఇళ్ళస్థలాలను పట్టాల పంపిణీ

ప్రభుత్వ ఆతిథ్య భవనంవద్ద కర్నూలు, ఆత్మకూరు తాలూకాలకు చెందిన నిరుపేదలు 336 మందికి ఇళ్ళస్థలాలు, 2126 మందికి భూములకు పట్టాల పంపిణీ చేశారు. పాడి గేదెలు కొనుగోలు చేయడానికి ఒక్కొక్కరికి రు.1500 చొప్పున 19 మందికి మధ్యవర్తిత్వ ఋణాలను కూడా ముఖ్యమంత్రి పంపిణీచేశారు.

వచ్చింది! క్రొత్తగా

విజయ్ 24-24-0

ఇస్తుంది మీకు పుట్లకొలది పంట

మన రాష్ట్రంలోని నేలల్లో భాస్వర లోపం విస్తారంగా ఉంది. అధిక దిగుబడులు రాబట్టాలంటే ఈ ప్రాంతాల్లోని పొలాల్లో నత్రజనితోపాటు హెచ్చు మోతాదుల్లో భాస్వరపు ఎరువులను కూడా వేయాల్సి ఉంటుంది. ఈ అవసరాన్ని గుర్తించి మద్రాస్ ఫర్టిలైజర్స్ సంస్థ క్రొత్తగా విజయ్ 24-24-0 ను ప్రవేశపెట్టింది.

విజయ్ 24-24-0 క్లోరియా, అమ్మోనియా భాస్వరాలు కలిగివున్న రసాయనిక ఎరువు. ఇందులో నత్రజని, యూరియా, అమ్మోనియా రూపాల్లోఉంది. భాస్వరం అంతా నీటిలో పూర్తిగా కరిగే రూపంలో ఉంది. ఈ విధంగా క్రొత్త విజయ్ 24-24-0 వరిపైరుకు, తక్కువ కాలంలో పంటకువచ్చే ఇతర పైర్లకు అన్ని విధాల తగిన ఎరువు.



విజయ్ 24-24-0 వ్యవసాయ శాఖవారి సిఫార్సుల ప్రకారం అన్ని పైర్లకు అనువైనది.

విజయ్ 24-24-0, నాణ్యమైన ఎరువుల ఉత్పత్తికి పేరెన్నికగన్న మద్రాస్ ఫర్టిలైజర్స్ వారిచే తయారుచేయబడింది.

మీ హితుడు
స్నేహితుడు
విజయ్

VIJAY
MADRAS FERTILIZERS

మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
మద్రాస్ 600 068

కుంభవృష్టివల్ల రాష్ట్రంలో పశువులకు అంటువ్యాధి

—నివారణకు పశువైద్య నిపుణుల సలహా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1— రాష్ట్రంలో ఇటీవల కురిసిన కుంభవృష్టి పశువులకు ఒక రకం తీవ్ర వ్యాధి రావడానికి, ముఖ్యంగా బర్రెలకు సర్రా లేక "కుందీలువ్రేరి" అనే వ్యాధి రావడానికిగూడా కారణం అయింది. కృష్ణా, ఖమ్మం, గుంటూరు జిల్లాలలోను, వాటి చేరువులోని ప్రాంతాలలోను ఇది అంటువ్యాధి రూపందాల్చి, భారీ బర్రెల మరణాలకు కారణం అయిందని వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ డాక్టరు జి. వెంకటరత్నం చెప్పారు.

నిలవచేరిన నీటిలోను, లేక పరిస్థితులలోను, పశువులకు సంబంధించిన చెల్లాచెదురం, పేడ సరిగా అడుగల పారవేయకపోవడంవల్ల ఒకరకం ఈగలు విపరీతంగా పుట్టి, వాటిద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తున్నది.

తమ నివాసాలను, పశువుల కొట్టాలను శుభ్రంచేసి, పొడిగాను ఉంచుకోవలసిందిగాను, చెల్లాచెదురాలను తొలగించడం ద్వారాను, నీటిమడుగులపై కిరోసిన్ చల్లడంవంటి పారిశుద్ధ్య, కార్యక్రమాలద్వారాను ఈ రకం ఈగలు అధికం కాకుండా నిరోధించవలసిందిగాను కర్షకులకు డాక్టరు వెంకటరత్నం సలహా యిచ్చారు.

ఈ వ్యాధి వచ్చిన పశువులు శరీర ఉష్ణోగ్రత ఆకస్మికంగా అధికం అవుతుంది; అతిస్వల్ప వ్యవధిలో వాటి వెనుక కాళ్ళకు పక్షవాతం వస్తుంది; ఈ వ్యాధి వచ్చే కొన్ని పశువులు కళ్ళు గుండ్రగా తిరిగి, మూర్ఛలు వస్తాయి. ఆ తర్వాత అవి మరణిస్తాయి.

ఈ వ్యాధి చికిత్సకు "ఆంట్రిసైడ్" (ఐసిఐ) అనే మందు చక్కగా ఉపయోగపడుతుంది. పశువులకు వచ్చే ఈ వ్యాధిని తగ్గించడానికే కాక, 4-6 నెలలో ఇది తిరిగి రాకుండా నిరోధించడానికికూడా ఈ మందు ఉపయోగపడుతుంది. కొన్ని ప్రాంతాలలో ఈ మందు దొరకడం లేదని తెలుస్తున్నది. దీనికి బదులుగా పొటాసియంను లేదా సోడియం అంటిమొని టార్టరేట్‌ను పశువుల నరాలలోకి ఇచ్చే ఇంజెక్షన్‌గా వాడవచ్చు. ఈ వ్యాధి చికిత్కై తమకు చేరువలోని పశువుల డాక్టరును కలుసుకోవలసింది. డాక్టరు వెంకటరత్నం కర్షకులకు సలహా యిచ్చారు.



వాకాడులో ఆంధ్ర బ్యాంకి బ్రాంచి ప్రారంభోత్సవం సందర్భంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న చెయిర్మన్ శ్రీ కె. కె. నారాయణ్, వేదికపై శ్రీయుతులు ఎన్. జనార్దనరెడ్డి (ఎం. పి.), డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్. నాగరాజన్, కె. ఎల్. ఎన్. ప్రసాద్ (ఎం. పి.), ఎ. ఎస్. శ్రీనివాసరావు, హర్బన్‌లాల్, ఆర్. సురేంద్రరెడ్డి, ప్రారంభకులు ఎస్. బాలకృష్ణారెడ్డి, ఎం. అంకినీడు (ఎం. పి.), టి. ఆర్. శివరామన్, పెండేకంటి వెంకటసుబ్బయ్య (ఎం. పి.)లను ఫొటోలో చూడవచ్చు.

రైళ్ళలో నల్లుల బాధ

మద్రాసు, నవంబరు 1— రైలు పెట్టెలలో స్థిరనివాసం ఏర్పరచుకొని ప్రయాణీకులను వేధించే నల్లుల బాధ తనకు కూడా తప్పలేదని దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ నాల్దానా మొన్న ఇక్కడ వెల్లడించారు.

ఈ నల్లులు తన ఆఫీసులోనికి కూడా ప్రవేశించాయని. వీటిని నిర్మూలించడం ఎలాగో తెలియడం లేదని ఆయన అన్నారు.

మొన్న ఇక్కడ అయన జరిపిన విలేకరుల గోష్ఠిలో రెండవ తరగతి పెట్టెలలో సౌకర్యాలులేవని, నల్లుల బాధ ఎక్కువగా వుంటున్నదని ఒక విలేకరి చేర్చినగా దానికి సమాధానంగా శ్రీ నాల్దానా పై విషయం వెల్లడించారు.

ఐదవ ప్రణాళికలో 850 వేల కొత్త టెలిఫోన్ల ఏర్పాటు

అహ్మదాబాద్, నవంబరు 1— ఐదవ ప్రణాళికా కాలంలో దేశంలో 850 వేల కొత్త టెలిఫోన్లను ఏర్పాటుచేయడం జరుగుతుందని కమ్యూనికేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథ్ ఎహోడియా మొన్న ఇక్కడ వెల్లడించారు.

ఈ కొత్త కనెక్షన్లతో కలిపి అయిదవ ప్రణాళికాంతంలో వాటికి దేశంలోని టెలిఫోన్ల సంఖ్య 23 లక్షలకు పెరుగగలదని ఆయన అన్నారు.

అహ్మదాబాద్ నడియాడ్‌ల మధ్య టైప్ టు డయలింగ్ పద్ధతిని ప్రారంభించిన సందర్భంలో శ్రీ ఎహోడియా ఈ విషయం తెలియ చేశారు.

బస్సు ప్రమాదంలో పది మంది మృతి

అహమదాబాద్, నవంబరు 1— ఇక్కడకు పది కిలోమీటర్ల దూరంలో ఒక లెవెల్ క్రాసింగువద్ద ఆర్. టి. సి. బస్సు, ఒక లారీ మొన్న ఢీకొన్న సంఘటనలో పది మంది మరణించారు.

'కార్టెల్స్ ఏర్పాటు అధిక ధరల సంపాదనకు కాదు'

కామన్‌వెల్త్ పార్లమెంటరీ మహాసభలో ఇండియా ప్రతినిధి శ్రీ ఇంద్రజిత్ గుప్తా వాదం

న్యూఢిల్లీ, నవంబరు 1— వినియోగ దేశాలలో ఎనర్జీ సంక్షోభం తీవ్రం గావడాలు మంచి అత్యధిక ధర రాబట్టుకోవటంతో దాని ప్రభావాన్ని గురించి ప్రతిదానికీ ఉత్పత్తిదార్ల కార్టెల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారన్న అభిప్రాయంతో ప్రతిదానిని చూడకూడదని ఇండియా ప్రతినిధి కామన్‌వెల్త్ పార్లమెంటరీ మహాసభలో మొన్న ఇక్కడ మాట్లాడుతూ వాదించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రసంగిస్తూ జనుము వంట చాలా కొద్ది ప్రాంతాలకే పరిమితమైనప్పటికీ, ఇండియా, బంగ్లాదేశ్, నేపాల్ దేశాలు జనుము ధరను నిర్ణయించాలనడానికి జనుము రకాలు పడిపోవడం అందుకొక ఉదాహరణ అని ఆయన అన్నారు.

కార్టెల్స్ సమస్య ప్రధానంగా పెట్రోలు, పెట్రోలియం ఎగుమతిచేసే దేశాల సంస్థ నుద్దేశించే తర్కించారు. పెట్రోలియం ధరలు పెంచడంవల్ల ఆర్థిక విధానంపై ప్రత్యేకించి వర్తమాన కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఏర్పడిన ప్రభావం గురించి ఆయన ప్రస్తావించారు.

కెన్యా ప్రతినిధి అరిప్ కీనో ప్రసంగిస్తూ పెట్రోలియం ఎగుమతి దేశాలు గరిష్ఠ స్థాయిలో లాభాలు సంపాయించుకోవాలన్న ఉద్దేశంతో వున్నాయని. ధరల పెరుగుదలను పారిశ్రామిక దేశాలు తట్టుకోగలవు. కాని వర్తమాన దేశాలు మాత్రం తమ ఆర్థిక విధానాలను నిర్వహించుకోవడంలో తీవ్ర ఇబ్బందులకు గురౌతాయని అన్నారు.

కెనడా ప్రతినిధి ఇ. ఆర్. చెరియర్ మాట్లాడుతూ, పెట్రోలియం ఎగుమతి దేశాలను ఆదర్శంగా పెట్టుకుని, పెట్రోల్ ధర పెంచడంలో కన్జర్వేటివ్ పద్ధతి విజయవంతం అయినందున వివిధ వస్తువుల కార్టెల్స్ ఏర్పాటుకు ప్రయత్నించడం గొప్ప తప్పిదమౌతుందని హెచ్చరించారు.

పెట్రోలు, ఇతర వస్తువుల ధరలు హఠాత్తుగా పెరగకుండా చూచేందుకు హేతుగా, ఉత్పత్తిదారుల, వినియోగదారుల ప్రతినిధులతో ఒక రకమైన సంస్థ ఏర్పాటుచేయాలని బ్రిటిష్ ప్రతినిధి సూచించారు.

కాంగ్రెసు ఆధ్వర్యాన నవంబరు ఏడున ప్రజా ప్రదర్శన

విజయవంతం చేయాలని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 1 — నవంబరు ఎనిమిదవ తేదీన విజయవాడలో జరగనున్న ప్రజాప్రదర్శనలో చేరవలసిందిగా ఆహ్వాన సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని, ప్రజా ప్రదర్శనలో పాల్గొనాలని భారత కమ్యూనిస్టు పార్టి రాష్ట్ర విభాగం నిర్ణయించింది. ప్రధాన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థించే వారందరూ ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసింది

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గం సన్నాహక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ మేరకు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలో తొలిసారిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దండా రాజేశ్వరరావు కలిసి బహిరంగసభలో ప్రసంగించే ఎరిగాడం ఎల్లా కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది.

ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమం సత్వరం అమలు జరగడానికి, దేశంలో అభివృద్ధి నిరోధక శక్తులను, సామ్రాజ్యవాదం మరియు ప్రజలను ఎదుర్కొనడానికి కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీల ఐక్యత అత్యవసరమని కార్యవర్గం పొక్కిచెప్పింది.

వార్షికోత్సవాల ప్రమేయం లేకుండా, పారిశ్రామిక, వ్యవసాయక కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు పేల సంఖ్యలో పాల్గొని, ప్రదర్శనను, సభను, విజయవంతం చేయవలసిందిగా ఆ ప్రకటనలో రాష్ట్రంలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పరస్పర సహకారంద్వారాను, సమిష్టి కృషి ద్వారాను కాంగ్రెసు, కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రధాన 20 అంశాల కార్యక్రమానికి మద్దతుగా జరుగుతున్న ఈ సమైక్య ప్రదర్శనను విజయవంతం చేయాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

మహిళలకు విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 1—ఎనిమిదవ తేదీన విజయవాడలో జరిగే ప్రజా ప్రదర్శనలో వేలాదిగా మహిళలు పాల్గొనవలసినదిగా కృష్ణాజిల్లా మహిళా కాంగ్రెసు కన్వీనరు శ్రీమతి చెన్నుపాటి విద్య. విజయవాడ పట్టణ కాంగ్రెసు కన్వీనరు శ్రీమతి కొత్త రత్నమాంబ నేడొక సంయుక్త ప్రకటనలో మహిళలకు విజ్ఞప్తి చేశారు.

లేబరు వెల్ఫేరు ఆఫీసరు కావలెను

అతి చెల్లదైన ఒక పరిశ్రమకు ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీ రూల్సు యొక్క 76-A రూలు ప్రకారము క్వాలిఫైడ్ లేబర్ వెల్ఫేరు ఆఫీసరు ఒకరు కావలెను. రూల్సుప్రకారం జీతము ఇవ్వబడును. స్త్రీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. రూల్సులో తెలియజేసిన అర్హతలకు అదనంగా అభ్యర్థులు కనీసం మూడు సంవత్సరాలు అనుభవము కలిగి వుండాలి- దరఖాస్తులు 2-12-1975 లేదా అటుపిమ్మట లేదా ఆలస్యంగా దిగువ అడ్రసుకు అందునట్లు పంపాలి.

బాక్సునెం. 1017

C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ-10

నరములు బలహీనత గలవారికి, పిల్లలు లేనివారికి శుభవార్త!

మా వైద్యశాల ప్రధాన వైద్యులు నాడీ ప్రవీణ, డాక్టర్ ఎస్.ఎస్. రావు గారు ప్రతి నెల ఇండియాలో ప్రధాన పట్టణాలలో క్యాంపు చేయుదురు.

రేపటి నెల క్యాంపు: 4వ తేదీ: కర్నూలు: న్యూపుల్‌లాండ్స్ హోటల్, 5వ తేదీ: నంద్యాల: ద్వారకా లాడ్జి, 6వ తేదీ: కడప: ద్వారకా లాడ్జి, 7వ తేదీ: కాళహస్తి: మధు లాడ్జి; 8వ తేదీ: తిరుపతి: ప్రీమియర్ అనెక్సీ లాడ్జి, 9వ తేదీ: చిత్తూరు: ఎం ఎస్ ఆర్. లాడ్జి, 10వ తేదీ: మదనపల్లి: శ్రీ లాడ్జి, 11వ తేదీ: కదిరి: నాదా లాడ్జి, 12వ తేదీ: అనంతపూర్: బృందావన్ లాడ్జి, కమలా నగర్, 13వ తేదీ: హైదరాబాద్.

నరములబలహీనత, పిల్లలులేకపోవుట, చర్మవ్యాధులు, పిట్టు, సవాయేహం కుష్ఠు, కండ్లవ్యాధులు, పండ్లవ్యాధులు, తలనొప్పి, కీళ్ళనొప్పులు, ఉబ్బసం చక్కెర వ్యాధి, రక్తప్రసరణ ఎక్కువగుట, ఆనెలు, మొలలు, లోదిష్టారం వాపు మొదలైన రోగాలకు పూర్తి నివారణకు మందులు గలవు.

N.B:— ప్రతి వ్యాధి నాడీపరీక్షలో నిర్ణయింపబడును. నమూనా అయ్యే కాలము పూర్తిగా విచారింపబడును. ఆపరేషన్ అక్కరలేదు. ఫీజు రు. 6/-. ప్రత్యేక మిషనరీ అవసరమైతే రు 2/- అదనం. పురాణ వ్యాధినిబట్టి చార్జి చేయబడును.

ఉ॥ 9-00 గంటల నుండి. సా॥ 5-00 గంటలవరకు సంప్రదించవచ్చును.

రా హూ స్ ప్రో డ క్ట్సు,

హెచ్.ఓ. 6-2-961, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004 ఫోను:38498

SWASTIK

కుష్ఠురోగులకు మంచివార్త

కాయకల్ప చికిత్సవల్ల కుష్ఠువ్యాధి ప్రథమదశలో వుంటే, మూడు మాసములోను — పుండ్లు పడిన మరుగు మాసములలోను మరుగు లేకుండా పోవును. నెలరోజులకు సంతృప్తికరమగు గుణదూరలుగును. చికిత్స పూర్తి అయిన తదుపరి ఇష్టము వచ్చినపోట పరీక్ష చేయించుకొనవచ్చును. ఈ వైద్యమునకు నెలకు రెండు రూపాయలు ఖర్చగును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రెండు రూపాయలు M. O. పంపవలయును.

ఇట్లు,

వివేకానంద

కార్యదర్శి,

శ్రీ యోగాశ్రమమ్

పెదవాల్తేరు P. O

విశాఖపట్టనము - 3

నిర్యాణము

పూజ్యురాలు

శ్రీమతి బొప్పన సుబ్బమ్మ

గారు ది. 24-10-75 న స్వర్గస్థులైనారు. ది. 7-11-75 శుక్రవారం కోలవెన్నులో శ్రీ కంచర్ల నారాయణరావుగారి గృహమున పెద్దకర్మ జరుపబడును. ఇట్లు,

బొప్పన కృష్ణమూర్తి

(దత్తత కుమారుడు)

కోవెలమూడి భాస్కరరావు

(మనుమడు)

జనసం: 1872

మరణం: 1975

కంచర్ల నారాయణరావు

గోపాలకృష్ణయ్య

మాధవరావు

మధుసూదనరావు

రాఘవేంద్రరావు

రాంబాబు

మరి మనుమడా

ఆకాశవాణి

సోమవారం, నవంబరు 3

విజయవాడ

ఉ॥ 1.30 వి. రమణదాసుల్లో: గానం, 2-10 చిత్రతరంగిణి. సా॥ 7-15 "పిన్ని పిన్ని"— డాక్టరు వి. వెంకటేశ్వరరావుతో సంభాషణ, "మైన మిసమ్"— వి. హరనారాయణతో సంభాషణ 8-40 "తీక"— పేటి పరిస్థితిపై చిన్న నాటిక. 9.15 "సంసారంలో ఓపికాయలు"— పుచ్చా పూర్ణానందం ప్రసంగం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6-40 భక్తిముద్రావళి: వి. శ్రీరామచంద్రుడు. 7-30 చిత్రసీమ. 7-45 ప్రసారాళి నేడూడు. 8-25 ఎస్. రమణి: వేణువు. మ॥ 12 05 ఎస్. రాజాపమ్మగం: గానం. సా॥ 8.00 మారెళ్ళ శేషరావు: వయోలిన్. మధుకై టి. శ్రీనివాస్: మృదంగం. 9-15 హిందూదులలో పాదయాత్ర: యాత్రాంతస్థిత్రి 9-30 ముత్తుస్వామి దీక్షితుని కుటుంబ సభ్యులు కూర్చిన వాటలు పాడినవారు: ఎం. ఎస్ పద్మ, కె. శేషాచారి, ఎస్. కె. వెంకటాచారి, కె. మంజేశ్వర్, సమర్పిణ: మంచాల జగన్నాథరావు.

హైదరాబాద్ — బి

ఉ॥ 9-00 బిస్మిల్లాఖాన్ బృందం: షెహనాయి. సా॥8-05 శోభాగుర్జు: ఠుమ్రీ రసూల్‌బాయి: దాద్రా. 8-35 సుగం సంగీత్: బేగం అఖ్తర్. కృష్ణాగంగాధరి బృందగానం.

యువవాణి: ఉ॥ 7-20 విశ్వవిద్యాలయం విద్యార్థులకు. సా॥ 7-05 నవోదయం అసోసియేషన్ సమర్పించు కార్యక్రమం.

విశాఖపట్టణం

ఉ॥ 7-30 బేబి గాయత్రి: వీణ. మ॥ 12-00 మధుమంజరి. 1-30 వి. సుబ్బలక్ష్మి: గానం. సా॥7-45 శ్రోతలు కోరిన పాటలు. 8-00 విశాఖపట్టణం ఆర్. ఎం. ఎస్. కళాకేంద్రం సమర్పించు కదంబ కార్యక్రమం.

కడప

ఉ॥ 6-40 సుభాషితాలు: సిహెచ్. జనార్దన్ శర్మ. 7-30 చిత్రాంజలి. 7-45 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: గానం. మ॥ 12-05 ఎస్. రంగస్వామి బృందం: నాదస్వరం. 1-10 చిత్రజగత్తు. సా॥7-15 "గోధుమ సాగునా అనుభవం" కర్షకునితో సంభాషణం. 7-45 చిత్రమాల.

మద్రాస్—ఎ

ఉ॥ 8-20 శివసుబ్రహ్మణ్య విద్వాన్: గానం. మ॥ 1-30 తిరువెల్లూరు వి. పార్థసారథి: వయోలిన్, 2-30 వి. వి. సుబ్రహ్మణ్యం: గానం. సా॥ 8-45 డాక్టరు ఎస్. ఎస్. జానకి—ఆంగ్ల ప్రసంగం. 9-15 నేదునూరి కృష్ణమూర్తి: గానం.

మద్రాసు — బి

సా॥ 6-00 పాశ్చాత్య సంగీతం. 9-30 "వేణుగోపం"— నాటిక. రచన: ఎస్. డి. లాల్. 10.00 పాశ్చాత్య సంగీతం.

అగ్నేయ రైల్వే

విజయనగరంలో సైకిల్ స్టాండు కంట్రాక్టు

పబ్లిక్‌యొక్క సౌకర్యము మరియు మోటారుసైకిళ్ల రైల్వే ఆవరణలో సురక్షితంగా ఉంచేందుకుగాను విజయనగరం రైల్వేస్టేషన్‌లో సైకిల్ స్టాండుయొక్క లైసెన్సు కొరకు వేలవేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కంట్రాక్టు అమలులోనికి వచ్చిన తేదీ నుంచి మూడు సంవత్సరముల కాలము లైసెన్సు వుండును. వివరములలో సహా టెండరు ఫారము (హద్దుకొటేషను వీలు లేదిది) లను పెట్టి ఒకటికి రు. 2/- (వాపసు ఇవ్వబడినవి) చెల్లించి డివిజనల్ కార్యాలయము నుండి పొందవచ్చును. ఎన్వెలప్పుమీగా రు. 100/- లు ఎఫ్. ఎ. & సి. ఎ. ఒ., ఎస్. ఇ. రైల్వే, కలకత్తా వారిపేర స్టేట్‌బ్యాంక్ పైడిమాండ్ డ్రాఫ్టు తీసుకొని టెండరుతో జతపరచి పంపాలి.

టెండర్లు 19-11-75 తేదీ 14-00 గంటలవరకు తీసుకోబడును. ఆ తేదీ తర్వాత చేరిన టెండర్లు తీసుకోబడవు. పరిశీలింపబడవు. టెండరు తెరిచి అదేరోజు 14-00 గంటలు పూర్తియైన వెంటనే తెరువబడును.

టెండర్లు పంపేవేసిన కవర్లలో రిజిస్టర్డ్ పోస్టు లేక అక్నాలెడ్జిమెంటు డ్యూ క్రింద డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్, ఎస్. ఇ. రైల్వే వారికిమాత్రం పంపబడవలెను. అయితే పైన తెలుపబడిన తేదీ గంటలోపుగాని క్రిందివారికి చేరాలి. ఏ కారణముచూపుకంటానే ఏ టెండరునైనా తిరస్కరించు అధికారము రైల్వే కలిగి వున్నది.

డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్,

వా ల్తే రు.

ప్రణాళికా వ్యవస్థలో తీవ్రమైన మార్పులు

—అణుశక్తి కమిషన్ చైర్మన్ సూచన

బొంబాయి, నవంబరు 1— దేశప్రణాళికా వ్యవస్థలోను, స్వరూపంలోను, విధులు మాత్ర విషయములోను తీవ్రమైన మార్పులు తీసుకురావాలని అణుశక్తి కమిషన్ చైర్మన్ హెచ్. ఎన్. సేఠ్నా సూచించారు. ప్రణాళిక అర్థవంతంగాను, ప్రస్తుత పరిస్థితులకు తగినట్టుగా వుండేందుకు హేతుగా అవుతుందే మార్పులని ఆయన అన్నారు.

"భవిష్యత్తులో అనుసరించవలసిన వైఖరి" అన్న అంశంపై డాక్టరు హోమీ భాభా ప్రథమ స్మారకోపన్యాసం యిస్తూ ఆయన ఈవిషయం చెప్పారు. ఇంజనీర్స్ సంస్థ ఈ స్మారకోపన్యాసం ఏర్పాటు చేసింది. మన ప్రణాళికా యంత్రాంగం ప్రపంచంలో బహుశా అత్యంత ఆధునిక మైనదైనప్పటికీ, భవిష్యత్తులో ప్రణాళికా వైఖరి సరిగా లేదని డాక్టరు సేఠ్నా అన్నారు.

మన రాజకీయ సంస్థలు ప్రజాస్వామికంగా వున్నప్పటికీ మన ప్రణాళికారచన విధానం ప్రజాస్వామికంగా లేదు. వివిధ రంగాల లక్ష్యాలను ప్రధానంగా కేంద్రం నిర్ణయించడం జరుగుతున్నదని, అందువల్ల ప్రణాళిక లక్ష్యాల సాధనలో ప్రజలు తక్కువగా పాల్గొంటున్నారని ఆయన చెప్పారు.

ఎంతో శాస్త్రీయంగా రూపొందించినప్పటికీ మన ప్రణాళికలు, భవిష్యత్తులో నిర్ణయించుకునే రాజకీయ విధానాలకు అనుగుణమైన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు కల్పించలేవని డాక్టర్ సేఠ్నా ప్రసంగంలో బహుశా అత్యంత ఆధునిక చెప్పారు.

బొడ్డపాడు గ్రామ పంచాయతీ

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా బొడ్డపాడు గ్రామ పంచాయతీ ఈ క్రింద తెలిపిన పనులకు సీల్డు టెండరున్నూ; ఈ క్రింద తెల్పిన 12"9" డయామీటరుగల పైపులున్నూ; కాలవున్నూ సప్లై చేయుటకు సీల్డు టెండర్లనూ: ది. 14-11-1975వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గారిచే గాని, లేక వారి అనుమతి పొందినవారిచేగాని. సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండరు తెరువబడును. సదరు సీల్డు టెండర్లు సరియైన పైమే లోపల రాని టెండర్లు అంగీకరించబడవు. టెండరు పట్టుకొనదలచినవారు నూటికి రు. 5.00 లు టెండరు ధరావతు సొమ్ము చెల్లించి టెండరు పట్టుకొనవలయును. టెండరు ధరావతు చెల్లించనివారి టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు పంచాయతీ కార్యాలయము పని దినము వేళలందు తెల్సుకొనవలయును.

పంచాయతీపేరు	పనుల వివరం	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావతు
1. బొడ్డపాడుగ్రామ పంచాయతీ	ఇంపూపుడెంట్సుటుది ఎగ్జిస్టింగ్ డిస్ట్రిబ్యూషన్ పిప్డ్ ఆఫ్ ఆర్.డబ్ల్యు. ఎస్ స్కీమువిల్ బొడ్డపాడు 1' డయా మీటరు గల పిమ్మెంటు పైపులు	రు. 5000/- (అయిదువేల రూపాయల మాత్రం) 12	రు. 250/-
	1' కాలవు	12	
	9" డయా మీటరు గల సిమ్మెంటు పైపులు	12	
	9" డయా మీటరు కాలవు (సిమ్మెంటు)	12	

నార్ల కుటుంబరావు,

సర్పంచ్

గ్రామ పంచాయతీ, బొడ్డపాడు.

ది. 31-10-75

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.

లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్

సంపూర్ణ రామాయణము

ఈస్ట్‌మన్ కలర్

దర్శకుడు: బాపు సంగీతం: కె. వి. మహదేవన్ బాలూరాణాంకె. వి. ప్రసాద్ నిర్మాత: నిడమర్తి పద్మావతి

లక్ష్మీ ఫిలింస్